జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,

దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 12 సంచిక 39 విశాఖపట్నం | అక్టోబరు 22 గురువారం 2020 | 8 పేజీలు | వెల : 5.00


## కర్తవ్య నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి

# నివాళులు అర్పించిన ప్రధాన మంత్రి



File Photo

న్యూఢిల్లీ (పిఐబి) : కర్తవ్య నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పోలీసు సంస్మరణ దినం సందర్భం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. "పోలీసు సంస్మరణ దినం అనేది - భారతదేశం అంతటా విస్తరించి ఉన్న మన రక్షక భట సిబ్బంది కి మరియు వారి కుటుంబాల కు కృతజ్ఞతలు వ్యక్తం చేసే సందర్భం. కర్తవ్య నిర్వహణ లో అమరులైన మన పోలీసు సిబ్బందికి మనం నివాళులు సమర్పిద్దాం. వారి త్యాగాన్ని, వారి సేవను ఎల్లప్పటికీ స్మరించుకోవడం జరుగుతుంది. శాంతి భద్రతల ను పరిరక్షించడం మొదలుకొని, భయానక నేరాలను పరిష్కరించడం వరకు, విపత్తు నిర్వహణ లో సాయపడటం మొదలుకొని కొవిడ్-19 తో పోరాడటం వరకు చూస్తే మన పోలీసు సిబ్బంది ఎటువంటి సంకోచానికి తావు ఇవ్వకుండా వారి అత్యుత్తమమైన సేవల ను సదా అందిస్తూ వస్తున్నారు. పౌరుల కు చేదోడుగా నిలవడంలో వారి సన్నద్ధత, వారి తత్పరతను చూసుకొని మనం గర్వపడుతూ ఉన్నాము" అని ఒక సందేశం లో ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం జగన్



విజయవాడ (ప్రజాపాలన) : దసరా శరన్నవరాత్రి మహోత్స వాల సందర్భంగా బుధ వారం మూలా నక్షత్రం రోజున విజయవాడ కనకదుర్గ అమ్మవారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలను, పసుపు కుంకు మలను సమర్పించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి ప్రకాశం బ్యారేజీ మీదుగా సీఎం వైఎస్ జగన్ దుర్గగుడికి చేరుకున్నారు. వేదపండితులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో జగన్‌కు ఘనస్వాగతం పలికారు. కొండమీదకు చేరుకున్న సీఎం జగన్ కొండచరియలు విరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. సహాయక చర్యలను అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. అనంతరం వస్త్రధారణ పంచెకట్టు, తలపాగా చుట్టి అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం జగన్ వెంట మంత్రి కొడాలి నాని, ఎమ్మెల్యేలు పార్థ సారధి, వల్లభనేని వంశీ,అబ్బయ్య చౌదరి, దూలం నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు. దుర్గగుడి అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ. 70 కోట్లు ప్రకటించారని ఆలయ చైర్మన్ పైలా సోమినాయుడు పేర్కొన్నారు. లడ్డూ పోటు, ఘాట్‌రోడ్ అభివృద్ధి, సోలార్ సిస్టమ్‌తో పాటు అభివృద్ధి పనులకు సీఎం నిధులు ప్రకలించారని తెలిపారు.

## అమరవీరులకు సీఎం జగన్ ఘన నివాళి





అమరావతి (ప్రజాపాలన) : మహిళలు, చిన్నారులు, వృద్ధుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యమిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. నేరం చేసిన ఎవరినైనా చట్టం ముందు నిలబెట్టాల్సిందేనని వ్యాఖ్యానించారు. సంఘ విద్రోహులు, తీవ్రవాదాన్ని ఉపేక్షించొద్దని చెప్పారు. ఇందిరాగాంధీ స్టేడియంలో బుధవారం జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ.. 'దేశమంతా పోలీస్ అమరవీరులను స్మరించుకునే రోజు. కోవిడ్ సమయంలో పోలీసులు అమూల్యమైన సేవలు అందించారు. రాష్ట్ర హోంమంత్రిగా మహిళను నియమించాం. రాష్ట్ర వ్యాప్తంగా 18 దిశా పోలీస్‌స్టేషన్లను తీసుకొచ్చాం. దిశా బిల్లును కేంద్రాని కూడా పంపించాం. మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. పోలీసు ఉద్యోగాల భర్తీకి డిసెంబర్‌లో నోటిఫికేషన్ విడుదల చేసి, జనవరిలో పోస్టుల భర్తీకి షెడ్యూల్ జారీ చేస్తాం. నాలుగు దశల్లో 6500 పోస్టుల భర్తీ చేస్తాం. పోలీస్ శాఖకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లిస్తాం'అని సీఎం జగన్ పేర్కొన్నారు. అంతకుముందు రాష్ట్ర డీజీపీ గౌతమ్ సవాంగ్ మాట్లాడుతూ.. 'అనేక మంది పోలీసులు వీరమరణం పొందారు. పోలీసులందరికీ వారు ఆదర్శంగా నిలిచారు. కరోనా సమయంలో కుటుంబాలకు దూరంగా ఉండి పోలీసులు విధులు నిర్వహించారు. కరోనాతో మృతిచెందిన పోలీసులకు సీఎం రూ. 50లక్షలు ప్రకటించారు. పోలీసులకు వీక్లీ ఆఫ్, హోంగార్డుల జీతాల పెంపులాంటి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నాం. దిశా లాంటి చట్టాలు తెచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచాం. టెక్నాలజీ ఉపయోగించడంలో ఏపీకి 27 జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయి. సవాళ్లు ఎదుర్కోవడానికి పోలీసులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు' అని డీజీపీ అన్నారు.

# 'వైఎస్సార్ బీమా' ప్రారంభం

తాడేపల్లి (ప్రజాపాలన) : పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలతో ప్రజా ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కార్ మరో కీలక ముందడుగు వేసింది. నిరుపేద కుటుంబాలకు కొండంత అండగా నిలిచేందుకు వైఎస్సార్ బీమా పథకాన్ని ప్రారంభించింది. క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ఈ పథకాన్ని ప్రారంభించారు. 'వైఎస్సార్ బీమా పథకం' ద్వారా బియ్యం కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరనుంది. కుటుంబ పెద్దకు జీవన భద్రత కల్పించేందుకు తీసుకొచ్చిన ఈ బీమా పథకం ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. కోవిడ్ వల్ల ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ నిరుపేద కుటుంబాలకు మేలు చేయాలన్న సంకల్పంతో వైఎస్సార్ బీమా పథకాన్ని అమలు చేసినట్టు సీఎం జగన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'నిరుపేదల కోసం వైఎస్సార్ బీమా పథకం





తెచ్చాం. కేంద్రం తప్పుకున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వమే ప్రీమియం భరిస్తుంది. ఏడాదికి రూ. 510 కోట్లు ప్రీమియం చెల్లిస్తున్నాం. ఈ పథకంతో 1.41 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. గ్రామ సచివాలయాల్లో ఇన్సూరెన్స్ జాబితా పెడతాం. ప్రమాదాల్లో మరణించిన, వైకల్యం కలిగిన కుటుంబాలకు బీమా కవరేజీ ఉంటుంది. 18-50 ఏళ్ల మధ్య వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 5లక్షలు బీమా. సహజ మరణానికి రూ. 2లక్షల బీమా. ప్రమాదవశాత్తు పాక్షిక వైకల్యం కలిగితే రూ. 1.50 లక్షల బీమా. 51-70 ఏళ్ల మధ్య ఉన్నవారు మరణిస్తే రూ. 3లక్షలు బీమా. ప్రమాదవశాత్తు చనిపోయినవారి కుటుంబాలకు తక్షణం రూ. 10వేలు అందిస్తాం. గ్రామ సచివాలయం నుంచే రూ. 10వేలు ఇస్తాం'అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి : జిల్లా జడ్జి

- ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం
- పాల్గొన్న జిల్లా జడ్జి, కలెక్టర్, అర్బన్, రూరల్ ఎస్‌పిలు



గుంటూరు (ప్రజాపాలన) : పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా గుంటూరు అర్బన్ ఎస్పీ ఆర్.ఎన్ అమీరెడ్డి మాట్లాడుతూ భారత్ -చైనా సరిహద్దులో ఉన్న లడక్‌లోని అక్సాయ్‌చిన్ వద్ద కేంద్రరిజర్వు పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్) సరిహద్దు రక్షణలో ఉన్నారు. 1959 అక్టోబరు 21న విపరీతమైన చలిలో పదిమంది సీఆర్ పీఎఫ్ పోలీసులు విధులు నిర్వహిస్తుండగా చైనాకు చెందిన సైనికులు భారీ సంఖ్యలో మన దేశ సరిహద్దులోకి చొచ్చుకు వచ్చారు. వారిని ఈ పది మంది పోలీసులు ధైర్యంతో ఎదిరించి, చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి, దేశం కోసం అసువులు బాశారు. భారతదేశ రక్షణ కోసం పోలీసు ఉన్నతాధికారులు 1960 జనవరి 9న సమావేశమై 'అక్టోబరు 21న పోలీసు అమర వీరుల సంస్మరణ దినం'గా పాటించాలని తీర్మానించినారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ, పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసుకి, అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత... పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం.నేడు పోలీసు అమర వీరులను స్మరించుకునే రోజు. దీనికి మహోన్నత చరిత్ర ఉన్నది. భారత్ -చైనా సరిహద్దులో ఉన్న లడక్‌లోని అక్సాయ్‌చిన్ వద్ద కేంద్రరిజర్వు పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్) సరిహద్దు రక్షణలో ఉన్నా రు. 1959 అక్టోబరు 21న విపరీతమైన చలిలో పదిమంది సీఆర్ పీఎఫ్ పోలీసులు విధులు నిర్వహిస్తుండగా చైనాకు చెందిన సైనికులు భారీ సంఖ్యలో మన దేశ సరిహద్దులోకి చొచ్చుకు వచ్చారు. వారిని ఈ పది మంది పోలీసులు ధైర్యంతో ఎదిరించి, చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి, దేశం కోసం అసువులు బాశారు. భారతదేశ రక్షణ కోసం పోలీసు ఉన్నతాధికారులు 1960 జనవరి 9న సమావేశమై 'అక్టోబరు 21న పోలీసు అమర వీరుల సంస్మరణ దినం'గా పాటించాలని తీర్మానించినారు. ఆనాటి నుంచి నేటివరకు దేశవ్యాప్తంగా 'అక్టోబర్ 21న పోలీసు అమ రవీరుల సంస్మరణ దినం'గా పాటిస్తున్నారు. అమర పోలీసుల వీర త్యాగాన్ని స్మరించుకుని వారి కుటుంబాలకు సానుభూతిని, సహకారాన్ని ప్రకటించి వారికి ఘనమైన నివాళుర్పిస్తున్నాం. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే! ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికీ సాయం కోరేది పోలీసులనే దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. ఇరవై నాలుగు గంటలు ప్రజల మధ్య ఉండే పోలీసు నుంచి కూడా ఇటువంటి విలువలనే సమాజం కోరుకుంటుంది. ఈ సంవత్సరం గత ఆరేడు నెలల నుంచి ప్రపంచం మొత్తం కరోనా వైరస్ ద్వారా రోగాల బారిన పడుతూ ఉన్నాను ఆ దశలో మన పోలీసు వారు కరోనా వైరస్ సైతం లెక్కచేయకుండా ప్రజలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో మరియు కరోనా వైరస్ వ్యాప్తి కాకుండా అరికట్టడంలో ప్రముఖ పాత్ర పోషించారని గుంటూరు జిల్లా కలెక్టర్ శ్యామల్ ఆనంద్ గుర్తు చేశారు, పోలీస్ డిపార్ట్మెంట్ పేదలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు అదేవిధంగా జిల్లా జడ్జి గారైన గోపీచంద్ మాట్లాడుతు కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా పోలీసు వారి సేవలు మరువలేనివని చెప్పారు పోలీసుల త్యాగనిరతి అమోఘమైనది. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ, పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసుకి, అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత. ప్రజలు పోలీసు వారి చిన్న చిన్న తప్పులను పరిగణనలోకి తీసుకోకుండా వారి త్యాగాల గురించి ఈ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా ఒక్క నిమిషం ఆలోచించి గుర్తించినా పోలీసులు సంతోషిస్తారు.పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్నవారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం అని గుంటూరు అర్బన్ ఎస్పీ ఆర్ ఎన్ అమీరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమం గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న అమరవీరుల స్థూపం వద్ద జిల్లాపోలీస్ అధికారులు జిల్లా కలెక్టర్ శ్యాముల్ ఆనంద్ కుమార్ ఐఎయుస్ మరియు జిల్లా జడ్జి గోపీచంద్ మరియు తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యే అయిన మహ్మద్ ముస్తఫా, మద్దాల గిరిధర్, స్థూపం వద్ద పుష్పలతో నివాళులు అర్పించారు. అనంతరం అధికారులు అందరూ ర్యాలీగా బయలుదేరి స్తూపం దగ్గర్నుంచి బయలు దేరి మూడు బొమ్మల సెంటర్ వరకు, తిరిగి మరల స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం అర్బన్ జిల్లా, రూరల్ జిల్లా ఎస్పీలు ఆర్ ఎన్ అమీరెడ్డి ఐపీఎస్, విశాల్ గునీ ఐపీఎస్, అడిషనల్ ఎస్పీలు డి గంగాధర్, ప్రసాద్, క్రైమ్ అడిషనల్ ఎస్పీ మనోహర్ రావు, సి సి ఎస్ డి ఎస్ పి ప్రకాష్ బాబు,ఎ ఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB | SNEHA GROUP OF ORGANISATIONS 20 YEARS CELEBRATION | SNEHA MACS

స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

12 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 32,300 మందిసభ్యులతో 40 కోట్ల టర్నోవర్‌తో ప్రగతి పథంలో దూసుకుపోతున్న సంస్థ

స్నేహక్లబ్ 20 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు కానుకగా

మీ డిపాజిట్ 6 సం॥ కే రెట్టింపు (Double)

డిపాజిట్ మీద 6 సం॥లు కాలపరిమితి తప్పనిసరి

For further details contact

8886699256,7036355522,

9948725373, 8886699235

కార్పొరేట్ ఆఫీస్: 6-2-29/3/12, 3వ అంతస్థు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004

రిజిస్టర్ నెం. AMC/VSP/DCO/2008/2446 DATED 07-03-2008

మెయిన్ ఆఫీస్: డోర్ నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-16

## అమరవీరుల త్యాగాల ఫలమే సంస్మరణ దినోత్సవం : పట్టణ సీఐ సాంబశివరావు




రేపల్లె : (ప్రజాపాలన) : అమరవీరుల త్యాగ ఫలమే ఈ సంస్మరణ దినోత్సవమని పట్టణ సీఐ సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 1959 అక్టోబర్ 21న 20 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు చైనాలో చిక్కుకుని 10 మంది చనిపోగా, ఏడుగురు యుద్ధ ఖైదీలుగా మిగిలిపోయారని, ముగ్గురు తప్పించుకుని వచ్చేశారని వివరించారు. చనిపోయిన 10 మంది త్యాగాల గుర్తుగా ఈ సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన వీరులను గుర్తుచేసుకోవటం తన కర్తవ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఫిరోజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద ప్రాంతంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్వల్ప ఆహార పంపిణీ : తాసిల్దార్ విజయశ్రీ



రేపల్లె (ప్రజాపాలన) : మండలంలోని వరద ప్రభావంతో గురైన పల్లెపాలెం గ్రామ ప్రజలకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్వల్ప ఆహారం, మంచి నీటిని పంపిణీ చేసినట్లు తహసీల్దార్ విజయ శ్రీ తెలిపారు. బుధవారం ఆ గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వాలు ఎప్పుడూ తోడుగా ఉంటాయని పేర్కొన్నారు. రెడ్క్రాస్ కార్యదర్శి డాక్టర్ వీరరాఘవయ్య మాట్లాడుతూ మండలంలోని గర్భిణీలకు బిడ్డ పౌష్టికంగా, ఆరోగ్యంగా జన్మించడానికి 120 టాబ్లెట్ కలిగిన మందులు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ టాబ్లెట్లు వేసుకోవడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్లు పేర్కొన్నారు. రెడ్ క్రాస్ ఇప్పటికీ 12 సంవత్సరాల నుండి 17 వేల మందికి రక్తదానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## నేటి నుండి 30 వరకు కరోనాపై అవగాహన ర్యాలీ

### మున్సిపల్ కమిషనర్ విజయ సారథి



రేపల్లె (ప్రజాపాలన) : పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులతో కరోన పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా నేటి నుంచి ఈనెల 30 వరకు ప్రజలకు కు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ విజయసారథి పేర్కొన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో సమీక్షించారు. కరోన మహమ్మారి వివిధ దిశలలో వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కట్టడి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే పట్టణంలో కేసులు శాతం తగ్గుముఖం పట్టాయన్నారు. ప్రజలు నిత్యం తమకు సహకరిస్తూ కరోనా మహమ్మారి తరిమికొట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## పట్టణంలో 700 కేసులు నమోదు

### కోవిడ్ ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్



రేపల్లె (ప్రజాపాలన) : పట్టణ పరిధిలో ఇప్పటివరకు 700 కరోన పాజిటివ్ కేసులు నమోదైనట్లు కోవిడ్ ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ తెలిపారు. బుధవారం స్థానిక ఆయన కార్యాలయంలో విలేకరులతో సమీక్షించారు. ఇప్పటివరకు 574 మంది వైరస్ నుండి కోలుకొని తమ ఇళ్లకు క్షేమంగా చేరుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం 120 పాజిటివ్ కేసులు పట్టణ పరిధిలో ఉన్నట్లు వివరించారు. వీళ్లల్లో కొంతమంది తెనాలి ప్రభుత్వాసుపత్రిలోనూ, మరికొంతమంది హోమ్ ఐసోలేషన్ లో ఉండి వైద్యాన్ని తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మాస్కే కవచం' ద్వారా కరోనాని అధిగమించొచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా మాస్కులు ధరించి భౌతిక దూరాన్ని పాటించాలని సూచించారు. నిబంధనలు పటిష్టంగా పాటిస్తే కరోన మహమ్మారి పట్టణం నుంచి పారద్రోలోచన్నారు.

## నిమ్మగడ్డ రామకృష్ణ, వేణుగోపాల్, విశ్వనాథ్ ఆస్తులు ఈడీ అటాచ్




హైదరాబాద్ (ప్రజాపాలన) : వీనస్ ఆక్వా ఫుడ్స్ లిమిటెడ్ డైరెక్టర్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. నిమ్మగడ్డ రామకృష్ణ, నిమ్మగడ్డ వేణుగోపాల్, విశ్వనాథ్ ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. హైదరాబాద్, విజయవాడలో రూ.33.39 కోట్ల ఆస్తులు జప్తు చేసింది. గుడివాడ ఆంధ్రాబ్యాంక్ నుంచి రూ.36.97 కోట్ల రుణం తీసుకొని మోసం చేసినట్లు వీనస్ ఆక్వా ఫుడ్స్‌పై అభియోగం మోపారు. చేపల చెరువుల కోసం రుణం తీసుకొని, ఇతర వ్యాపారాలకు మళ్లించినట్లు దర్యాప్తులో అధికారులు వెల్లడించారు. రూ.1.72 కోట్లు సినిమా నిర్మాణం కోసం మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. నిందితులు బ్యాంక్ రుణంతో పాటు కుటుంబసభ్యులు, స్నేహితులు, బంధువుల నుంచి చేపల చెరువు పేరుతో రూ. 22.64 కోట్లు రుణాలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి ఎమ్మెల్యేచే నిత్యావసరాల పంపిణీ




గుంటూరు (ప్రజాపాలన) : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 38వార్డ్‌లో చేబ్రోలు హనుమయ్య కంపెని ప్రాంగణంలో బండి సాహితి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ 2వ ద్వితీయ స్ఫూర్తి దినోత్సవం సందర్భంగా 38వ డివిజన్‌లో పనిచేస్తున్న మునిసిపల్ కార్మిక సిబ్బందికి నిత్యావసర సరుకుల మరియు వారు పని చేసే నూతన పనిముట్లను పంపిణీ చేసే కార్యక్రమంలో మన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే - ఇంచార్జ్ మద్దాళి గిరిధర్, వైసిపి గుంటూరు పార్లమెంట్ ఇంచార్జ్ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, 38వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి బోగీసం ప్రసాద్, 39 వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి మార్కెట్ బాబు, 36 వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, 31వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి అందుగుల రమేష్, 30వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి అచ్చాల వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఎస్‌సి సెల్ నాయకులు సోమి కమల్, డివిజన్ అధ్యక్షులు దుగ్గెంపూడి వెంకట్ రెడ్డి, షఫీ, మోహన్ స్వామి, నగర మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్ పీరా, నగర మైనారిటీ సెల్ ప్రచార కార్యదర్శి అమిరుద్దీన్ పాల్గొన్నారు.

## 38వ వార్డులో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



గుంటూరు (ప్రజాపాలన) : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 38వార్డ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి తదనంతరం చేబ్రోలు హనుమయ్య విగ్రహం నుండి గుజ్జనగుండ్ల సెంటర్‌లో ఉన్న ఇందిరాగాంధీ గారి విగ్రహం వరకు ( కోటి రూపాయల వ్యయంతో) నూతన తారు రోడ్ మరియు వెడల్పు చేసే పనులకు శంకుస్థాపన చేసే కార్యక్రమంలో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన మన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే - ఇంచార్జ్ మద్దాళి గిరిధర్, వైసిపి గుంటూరు పార్లమెంట్ ఇంచార్జ్ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, 38 వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి బోగీసం ప్రసాద్, 39 వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి మార్కెట్ బాబు, 36 వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, 31 వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి అందుగుల రమేష్, 30 వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి అచ్చాల వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఎస్‌సి సెల్ నాయకులు సోమి కమల్, డివిజన్ అధ్యక్షులు దుగ్గెంపూడి వెంకట్ రెడ్డి, షఫీ, సాంబశివరావు, మోహన్ స్వామి, నగర మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్ పీరా, నగర మైనారిటీ సెల్ ప్రచార కార్యదర్శి అమిరుద్దీన్, గజ్జా లక్ష్మీ నరసయ్య, గౌ: మునిసిపల్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ ఇఇ దాసరి శ్రీనివాసరావు, డిఇ శ్రీనివాస్ రెడ్డి, ఎఇ రాము పాల్గొన్నారు.

## సమాజ రక్షణకోసం విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు జోహార్లు

### పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి : అనగాని సత్య ప్రసాద్




రేపల్లె (ప్రజాపాలన) : సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజల ధన,మాన, ప్రాణాలకు కాపలా కాస్తూ అరాచక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలు జరిపే వ్యక్తులతో యుద్ధం చేస్తూ ప్రాణాలు విడిచిన పోలీస్ అమర వీరులకు జోహార్లు. కరోనా సమయంలో కూడా విది నిర్వహణకు కట్టుబడి తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి కొంతమంది పోలీసులు అమరులయ్యారు. వారందరి త్యాగాలను స్మరిస్తూ పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా నివాళి అర్పిస్తున్నాం. వారి త్యాగాలను ఈ భువి ఉన్నంత వరకు స్మరిస్తూనే ఉంటాం. పోలీసులు ప్రజల కోసమే తమ జీవితం అంకితం చేసి విధులునిర్వహిస్తున్నారు.కుటుంబానికి దూరంగా 24 గంటల పాటు విధుల్లోనే ఉంటూ సమాజానికి రక్షణగా నిలుస్తున్నారు. లాక్‌డౌన్‌లో ప్రాణాంతక కరోనా వైరస్ పంజా విసరకుండా పోలీసులు ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా ఉండి తమ కట్టుదిట్టమైన చర్యలతో అడ్డుకున్నారు. వారి కృషి అభినందనీయం. ఈ క్రమంలో కన్నతల్లి, సోదరుడు మరణించినా.. కడచూపునకు వెళ్లకుండా విధుల్లోనే ఉన్నారు. వారికి సెల్యూట్ చేస్తున్నాం. సమాజ రక్షణ కోసం పోలీసులు చేస్తున్న త్యాగాలు వెలకట్టలేనివని టిడిపి శాసన సభ్యులు అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### పట్టణ సీ.ఐ.శీలం శ్రీనివాసులరెడ్డి




మంగళగిరి, అక్టోబరు 21 (ప్రజాపాలన) : పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని పట్టణ సీ.ఐ. శీలం శ్రీనివాసులరెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల ప్రారంభం సందర్భంగా బుధవారం పట్టణ పురవీధుల్లో పోలీస్ అమర వీరుల సంస్మరణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పట్టణ సీఐ శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ అమరవీరులను స్మరించుకునేందుకు నిర్వహిస్తోన్న సంస్మరణ వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అమరవీరుల బలిదానాలను స్మరిస్తూ కర్తవ్య నిర్వహణలో పోలీస్ సిబ్బంది ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్.ఐ. నారాయణతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర హోంమంత్రిని కలిసిన నీట్ ర్యాంకర్



గుంటూరు (ప్రజాపాలన) : ఆల్ ఇండియా నీట్ పరీక్షలో ఓపెన్ కేటగిరీలో 304 ర్యాంక్ సాధించిన దాది జయమాధురి హోంమంత్రి మేకతోటి సుచరితని కలిశారు. ఏపీ ఎంసెట్‌లో 36స్టేట్ ర్యాంక్ కూడా జయమాధురి సాధించారు. ఈ సందర్భంగా జయమాధురి తల్లిదండ్రులు శ్రీనివాసరావు, అరుణలను హోంమంత్రి సుచరిత అభినందించారు. బుడంపాడు గ్రామానికి చెందిన జయమాధురి తండ్రి శ్రీనివాస్ గుంటూరు సిఐడి విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గాను, తల్లి అరుణ ప్రభుత్వ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్నారు. ఎయిమ్స్ న్యూఢిల్లీలో అయినా, జిప్మర్ యూనివర్సిటీ లలో ఉన్నత విద్యను అభ్యసించడానికి జయమాధురికి సీట్ వచ్చే అవకాశం ఉంది. భవిష్యత్తులో జయమాధురి మరింత ఉన్నత స్థానాలను అవరోదించాలని హోంమంత్రి మేకతోటి సుచరిత ఆశీర్వదించారు.

## తుడాలో మరో 13 మండలాల విలీనం

అమరావతి (ప్రజాపాలన) : తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోకి మరో 13 మండలాలను కలుపుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగరి మున్సిపాలిటీ సహా మరో 13 మండలాలను తుడా(టీయూడీఏ)లో విలీనం చేస్తూ పురపాలక శాఖ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. వరదయపాలెం, సత్యవేడు మండలాల్లో విస్తరించిన శ్రీసిటీ సెజ్ ఉన్న11 గ్రామాలను మినహాయించి, తుడా పరిధిలోకి కొత్తగా 3260 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని కలుపుతూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో దీంతో తుడా పరిధి 4472 చదరపు కిలోమీటర్లకు చేరింది.

## సచిన్-సెహ్వాగ్‌లాగే మా జోడీ సూపర్ హిట్ : రాజ్‌నాథ్



భాగల్పూర్ (ఏఎంఎస్) : భారత్ క్రికెట్ ఓపెనింగ్ పెయిర్‌గా ఎన్నో సంచలనాలు సృష్టించిన సచిన్-సెహ్వాగ్ జోడీని, బీహార్‌లోని బీజేపీ-జేడీయూ జోడీతో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పోల్చారు. భారత క్రికెట్ ఓపెనింగ్ పెయిర్ సచిన్-సెహ్వాగ్ తరహాలోనే తమ రెండు పార్టీలది 'సూపర్‌హిట్' జోడీ అని అభివర్ణించారు. బీహార్‌లోని సంకీర్ణ ప్రభుత్వం సాధించిన అభివృద్ధిపై ఎవరైనా చర్చించ వచ్చుని, కానీ అవినీతిపై నితీష్ కుమార్‌ను మాత్రం ఏ ఒక్కరూ వేలెత్తి చూపించలేరని అన్నారు. ఈనెల 28న బీహార్ అసెంబ్లీకి తొలి విడత ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో భాగల్పూర్‌లో జిల్లాలో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. విపక్ష ఆర్జేడీపై రాజ్‌నాథ్ ఈ సందర్భంగా విమర్శలు గుప్పిస్తూ, ప్రజలు ఆర్జేడీ 15 ఏళ్ల పాలనను చూశారని, ఆర్జేడీ అవకతవకల పాలనకూ, నితీష్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అందించిన సుపరిపాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వారు గమనించ వచ్చుని అన్నారు. బీజేపీ-జేడీయూ కూటమి ప్రభుత్వం విద్యుత్, రోడ్లు, నీళ్లు వంటి కనీస సౌకర్యాలను ప్రజలందరికీ కల్పించిందన్నారు. దశాబ్దాలుగా బీహార్ ప్రజలు వీటికి నోచుకేలేదని అన్నారు. '15 ఏళ్ల లాంతర్ (ఆర్జేడీ గుర్తు) పాలనను ప్రజలు చూశారు. బీజేపీ-జేడీయూ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధినీ చూశారు. రెండు ప్రభుత్వాల పనితీరును ఏమాత్రం పోల్చలేం. రాష్ట్రం రూపురేఖలు ఎన్డీయే ప్రభుత్వం సమూలంగా మార్చేసింది' అని సింగ్ తెలిపారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఉప ముఖ్యమంత్రి-బీజేపీ నేత సుశీల్ మోదీలపై రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసలు కురిపిచారు. వారిపై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదని చెప్పారు. స్థానిక భోజ్‌పురి భాషలో ఆయన మాట్లాడుతూ..'లాంతరు చిట్లింది. కిరోసిన్ కారిపోయింది. ఇప్పుడు ఏమాత్రం పనిచేయడం లేదు' అని ఆర్జేడీపై చతురోక్తులు విసిరారు. మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన వంటి వివిధ సంక్షేమ పథకాలను కూడా రాజ్‌నాథ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

### బీహార్ సాహస జవాన్లకు ధన్యవాదాలు..

తూర్పు లడఖ్‌లోని గాల్వాన్ లోయలో చైనా సైనికులతో జరిగిన హింసాత్మక ఘటనలో అమరులైన బీహార్ రెజిమెంట్ సైనికుల త్యాగనిరతని రాజ్‌నాథ్ కొనియాడారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సాహసవీరులను అందించిన బీహార్ ప్రజలకు తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## కోవిడ్ కట్టడికి మాస్కే కవచం : కలెక్టర్




గుంటూరు, అక్టోబర్ 21 (ప్రజాపాలన) : జిల్లాలోని వ్యాపార సంస్థలు కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు ప్రభుత్వ జారీ చేసిన కోవిడ్-19 నిబంధనలు, ముందస్తు జాగ్రత్త చర్యలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఐ శామ్యూల్ ఆనంద్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో మాస్కే కవచం అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యాపార సంస్థలు, షాపింగ్ మాల్స్, రెస్టారెంట్లు, హోటల్స్, సినిమాహాల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఐ శామ్యూల్ ఆనంద్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఐ శామ్యూల్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ దేశంలో కోవిడ్-19 అన్లాక్ 6.0 అక్టోబర్ 15 నుంచి అమలు అవుతున్నందున నిబంధనల సడలింపు ఎక్కువుగా ఉ ఒడటంతో ప్రజలు యదేచ్ఛగా బహిరంగ ప్రదేశాలలో తిరుగుతున్నారన్నారు. కరోనా వైరస్ పాజిటివ్ కేసులు తగ్గుముఖం పట్టిన అజాగ్రత్తగా ఉండటం వలన కరోనా వైరస్ వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. కరోనా వైరస్ వ్యాప్తికి కవచంలా పనిచేసే ముక్కును, నోటిని పూర్తిగా కప్పి ఉంచే మాస్కు సక్రమంగా వినియోగించటంపై వ్యాపార సంస్థలు విస్తృతంగా వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. కోవిడ్ -19 నిబంధనల ప్రకారం ప్రతి వ్యాపార సంస్థలో కరోనా వైరస్ నివారణకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు మాస్క్ ధరించటం, చేతులు శుభ్రపరుచుకోవటం, భౌతిక దూరం పాటించటంపై ప్రచార పోస్టర్లును వినియోగదారులకు స్పష్టంగా కన్పించేలా ప్రధాన ద్వారం వద్ద, వ్యాపార సంస్థలో ప్రదర్శించాలన్నారు. నోమాస్క్-నో ఎంట్రీ పోస్టర్లను ఏర్పాటు చేసి దానిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. షాపింగ్మాల్స్, హోటల్స్, రెస్టారెంట్లు, సినిమాహాల్స్ వద్ద వినియోగదారులకు టెంపరేచర్ చెక్ చేసి, చేతులు శానిటైజేషన్ చేసుకున్న తరువాత మాత్రమే లోపలకు అనుమతించాలన్నారు. వ్యాపార సంస్థలో సైతం భౌతిక దూరం పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణ యజమానులు, వర్కర్లు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, కరోనా వైరస్ అనుమానిత లక్షణాలు ఉన్నవారిని విధులకు రానివ్వకుండా టెస్టింగ్కు పంపించాలన్నారు. మరుగుదొడ్లను ప్రతి గంటకు ఒకసారి సోడియం హైపోక్లోరైట్ సొల్యూషన్తో శుభ్రపరచాలన్నారు. కోవిడ్-19 నిబంధనలు, ముందస్తు జాగ్రత్త చర్యలు అమలుపై గురువారం నుంచి తనిఖీలు జరుగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వ్యాపార సంస్థలపై కఠిన చర్యలు తీసుకొని షాపులను సీజ్ చేస్తామన్నారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్లు (సచివాలయాలు, అభివృద్ధి) పి ప్రశాంతి, తెనాలి సబ్ కలెక్టర్ మయూర్ అశోక్, నర్సరావుపేట సబ్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి భాస్కరరెడ్డి, గురజాల అర్డీవో పార్ధసారధి, డీఎంహెచ్వో డా. యాస్మిన్, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా అనురాధ, డీఆర్డీఏ పీడీ దేవిద్రాజు, జడ్పీ సీఈవో చైతన్య, డీపీవో కొండయ్య, మున్సిపల్ అర్డీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్లు, చాంభర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు, వివిధ వ్యాపార సంస్థల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోవిడ్-19పై కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



గుంటూరు, అక్టోబర్ 21 (ప్రజాపాలన) : కోవిడ్ నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్-19 పై పది రోజుల అవగాహన ప్రచార కార్యక్రమాలల్లో భాగంగా మొదటి రోజు నిర్వహించిన ర్యాలీకి జిల్లా కలెక్టర్ ఐ.శామ్యూల్ ఆనంద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా స్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఫ్రెంట్ లైన్ వారియర్స్ , శానిటరీ వర్కర్స్, స్వచ్ఛంద సేవా సంస్థలు, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ర్యాలీలో పాల్గొనటం జరిగింది. ఈ ర్యాలీ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి మాస్క్ సరిగా పెట్టు-కరోనా ఆటకట్టు భౌతిక దూరం పాటిద్దాం-కరోనాను అరికడదాం జన సమూహంలోకి వెళ్లకండి-కరోనా బారిన పడకండికరోనా పై అవగాహన కల్పిద్దాం-భయాందోళను దూరం పెడదాం ఈ నాటి మన ప్రయత్నం-కరోనాను పారద్రోలటం అనే నినాదాలతో గుంటూరు మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. అక్కడ జిల్లా కలెక్టర్ఐ.శామ్యూల్ ఆనంద్ కుమార్ ర్యాలీలో పాల్గొన్న అందరితో కరోనా పై కరోనా పై అన్ని వేళల్లో మాస్కులు ధరిస్తాం, సబ్బుతో తరుచుగా చేతులు శుభ్రం చేసుకుంటాం, కరోనా వ్యాప్తిని అరికట్టడంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం అని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద విలేఖరులతో మాట్లాడుతూ కరోనా పై పది రోజుల అవగాహన ప్రచార కార్యక్రమంలో ఈ రోజు కలెక్టరేట్ నుండి ర్యాలీ నిర్వహించడం జరిగిందని, ర్యాలీలో పాల్గొన్న వారికి అవగాహన కల్పించడం జరిగిందని, మిగిలిన ప్రజలకు అవగాహన కల్పించాల్సి వుందన్నారు. కరోనా పాజిటీవ్ రేటును 7 శాతం నుండి 0 శాతానికి రావాలన్నారు. కరోనాకు ఎస్ ఎమ్ ఎస్ పెద్ద వ్యాక్సిన్ అని ఎస్ అనగా శానిటైజర్, ఎమ్ అనగా మాస్క్, ఎస్ అనగా సోషల్ డిస్టెన్స్. ఈ మూడు పాటిస్తే కరోనా రాకుండా క్షేమంగా ఉంటామన్నారు. ఈ ర్యాలీని విజయవంతం చేసిన ఆరోగ్య కార్యకర్తలకు, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఫ్రెంట్ లైన్ వారియర్స్ , శానిటరీ వర్కర్స్, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలకు ధన్యవాధాలు తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి



తిరుమల, అక్టోబర్ 21 (ప్రజాపాలన) : బుధవారం ఉదయం శ్రీవారిని హైకోర్టు ప్రధాన న్యా యమూర్తి జితేంద్ర కుమార్ మహేశ్వరి దర్శించు కున్నారు. శ్రీ పద్మావతి అతిథి గృహం నుండి శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన హై కోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఆలయ మహా ద్వారం ఎదుట ఆలయ సంప్రదా యం ప్రకారం టీటీడీ ఈవో జవహర్ రెడ్డి, అదనపు ఈవో ధర్మారెడ్డి స్వాగతం పలికారు.. దర్శనానంతరం రంగ నాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వా దంతో తీర్థ ప్రసాదాలు స్వీక రించిన హైకోర్టు ప్రధాన న్యా యమూర్తి గారికి టీటీడీ ఈవో, అదనపు ఈవో శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం శ్రీ పద్మావతి అతిథిగృహం వద్దకు చేరుకొని ఉ.7 గంటలకు రోడ్డు మార్గాన విజయవాడకు బయలు దేరి వెళ్లారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంట జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఏ.వి. రవీంద్ర బాబు, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి ఎన్.వీరరాజు ఉన్నారు.

# బీసీ కార్పోరేషన్ పదవుల నియామకాల్లో అన్ని జిల్లాలకూ ప్రాతినిధ్యం కల్పించిన సీఎం జగన్మోహనరెడ్డి

### సీతారావమ్మను సత్కరించిన మంత్రి కొడాలి నాని



గుడివాడ, అక్టోబర్ 21 (ప్రజాపాలన) : బీసీ కార్పోరేషన్ పదవుల నియామకాల్లో సీఎం జగన్మోహనరెడ్డి అన్ని జిల్లాలకూ ప్రాతినిధ్యం కల్పించారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చెప్పారు. బుధవారం స్థానిక రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నానిని ఏపీస్టేట్ చాత్తాడ శ్రీవైష్ణవ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్గా నియమితులైన టీ సీతారావమ్మ కలిశారు. ఈ సందర్భంగా సీతారావమ్మను మంత్రి కొడాలి నాని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ రాష్ట్రంలోని 139 బీసీ కులాలకు ప్రాతినిధ్యం వహించేలా ఒకేసారి 56 ప్రత్యేక కార్పోరేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వీటికి 56మంది చైర్మన్లు, 672మంది డైరెక్టర్లను నియమించడం జరిగిందన్నారు. నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50శాతం ఇస్తామన్న మాటను నిలబెట్టుకుంటూ సగానికి పైగా 339 డైరెక్టర్ పదవులను మహిళలకు కేటాయించారన్నారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి కృషి చేస్తూ వస్తున్నారన్నారు. మంత్రివర్గంలోనూ బీసీలకు పెద్దపీట వేశారన్నారు. ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు ఏడు మంత్రి పదవులు, శాసనసభ స్పీకర్ పదవిని బీసీలకు కట్టబెట్టారన్నారు. గత 16నెలల కాలంలో వివిధ పథకాల ద్వారా 2కోట్ల 71లక్షల 37వేల 253మంది బీసీలకు రూ.33వేల 500కోట్ల మేర ప్రయోజనాలను ప్రభుత్వం కల్పించిందన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టే ప్రతి పథకంలోనూ బీసీలకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి, అంకిత భావం, నిబద్ధత ఉన్నాయని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు పదవులు దక్కని కులాలకు కూడా బీసీ కార్పోరేషన్ల ద్వారా న్యాయం చేయడం జరుగుతోందని చెప్పారు. 2004లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో బీసీల జీవితాల్లో మార్పులు తీసుకువచ్చేందుకు అనేక కార్యక్రమాలను అమలు చేశారన్నారు. ఆ తర్వాత సీఎం జగన్మోహనరెడ్డి నేతృత్వంలో అటువంటి సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. ముఖ్యంగా బీసీల రాజకీయ ఎదుగుదలకు ప్రభుత్వం అన్నివిధాలా సహకరిస్తోందన్నారు. బీసీలకు ఎటువంటి సమస్య వచ్చినా కార్పోరేషన్ల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ఆయా సమస్యల పరిష్కారానికి కార్పోరేషన్ చైర్మన్, డైరెక్టర్లు కృషి చేయాలన్నారు. రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ చరిత్రలో బీసీల అభ్యున్నతికి కార్పోరేషన్ల ఏర్పాటు అదిపెద్ద ముందడుగు అవుతుందని మంత్రి కొడాలి నాని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు టీ రమణకుమార్, సుధీర్కుమార్, కృష్ణమోహన్, కృష్ణకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని కోవిడ్ టెస్ట్లల్లో తగ్గుముఖం పడుతున్న పాజిటివిటీ రేటు

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ, అక్టోబర్ 21 (ప్రజాపాలన) : రాష్ట్రంలో రోజుకు సగటున 70వేల వరకు కోవిడ్ టెస్ట్లు జరుగుతున్నాయని, వీటిలో పాజిటివిటీ రేటు తగ్గుముఖం పట్టినట్టుగా కన్పిస్తోందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చెప్పారు. బుధవారం స్థానిక రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నానిని కార్తీక్ స్కాన్ సెంటర్ అధినేత ఎస్ రామ్కుమార్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 1.45గంటలకు గుడివాడ పట్టణం బైపాస్ రోడ్డులోని ఆంధ్రా బ్యాంక్ బ్రాంచి సమీపంలో ఏర్పాటు చేసిన కార్తీక్ స్కాన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలంటూ ఆహ్వాన పత్రికను అందించారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో కార్తీక్ స్కాన్ సెంటర్ను ఏర్పాటు చేసి వైద్యసేవలందించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ ఎం శాంతి, రామ్కుమార్లను అభినందించారు. సీఎం జగన్మోహనరెడ్డి వైద్యానికి అత్యధిక ప్రాధాన్యమిచ్చారన్నారు. కరోనా విపత్తును ఎదుర్కొంటూ ప్రజల ప్రాణాలను కాపాడడం పైనే ప్రధానంగా దృష్టి పెట్టడం వల్ల క్రమంగా పాజిటివిటీ రేటు తగ్గుతూ వస్తోందని, గత వారం కిందట 5.5 శాతం ఉన్న పాజిటివిటీ రేటు ప్రస్తుత 4.76కు చేరిందన్నారు. ఇదిలా ఉండగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లోనూ నాణ్యమైన సేవలందేలా సీఎం జగన్మోహనరెడ్డి అన్ని చర్యలూ తీసుకుంటున్నారని మంత్రి కొడాలి నాని చెప్పారు.

# తమ పంటలో కావాలని కాలువ తీశారని రైతు కన్నీరు..



చిలకలూరిపేట (ప్రజాపాలన) : యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామంలోని గల ఉదయపురి కాలనీకి చెందిన కూరాకుల దేవదానం రైతు సాగుచేసుకుంటున్న పచ్చని పత్తి పంటలో అధికార పార్టీ ప్రోద్బలంతో స్థానిక నాయకులు అధికారులు కలిసి జెసిపి ద్వారా తమ పొలంలో డ్రైనేజీ కాలువ తీశారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మా కాలనీ చుట్టూతా చాలా ప్రభుత్వ భూములు ఉండగా తమ పంటలో కావాలని కాలువ తీశారని రైతు కన్నీరు..మున్నీరయి బాధ వ్యక్తం చేశారు. కనీసం నోటీసులు జారీ చేయకుండా అర్ధరాత్రి సమయంలో కాలువ తీయవలసిన అవసరం ఏమొచ్చిందని రైతు కుటుంబీకులు అధికార పార్టీ నేతల పైన, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తమ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన స్పందన కరువైందని రైతు పేర్కొన్నారు. అధికారులను న్యాయస్థానంలో దోషిగా నిలపెడతామని అన్నారు.

# రాష్ట్ర ప్రజల నోట్లో మట్టి కొట్టిన మోడీ, కేంద్రం




అమరావతి (ప్రజాపాలన) : మోడీ శంకుస్థాపన చేసి అయిదేళ్ళు గడిచినా నిధులు ఇవ్వకుండా అమరావతిని దెబ్బతీసిన బిజెపి.రాజధాని, హోదా, వెనుకబడిన ప్రాంతాలకు నిధులపై ద్రోహం చేసిన బిజెపితో ప్రత్యక్షంగా, పరోక్షంగా జతగట్టిన వైసిపి, టిడిపి, జనసేనా రాజధాని రక్షణ, హామీల అమలు, బిజెపి ద్రోహం, వైసిపి, టిడిపి లొంగుబాటు పై నవంబర్ 1 నుండి 15 వరకు ప్రచార ఆందోళన. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు. నేడు రాజధాని ఉండవల్లి సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో మాట్లాడిన బాబూరావు, ఎం.రవి తదితరులు.బాబూరావు కామెంట్స్ అమరావతికి మోది శంకు స్థాపన చేసి రేపటికిఅయిదేళ్ళ పూర్తి అయ్యాయి. చెంబుడు నీళ్ళు,గుప్పెడు మట్టి తెచ్చిన మోడీ రాష్ట్రం, అమరావతి ప్రజల నోట్లో మట్టికొట్టారు.ఢిల్లీని తలదన్నినరాజధాని అని నమ్మించి మోసం చేసిన బిజెపి- మోడీ.విభజన చట్ట ప్రకారం రాజధాని నిర్మాణ బాధ్యత కేంద్రానిదే, అయినా ఈ బడ్జెట్లో అమరావతి ప్రస్తావనే లేదు.కేంద్రం వత్తాసుతో వైఎస్సార్ ప్రభుత్వం రాజదానిని ముక్కలు చేసి చిందరవందర చేస్తోంది.అమరావతి రాజధానితో తమకు సంబంధం లేదని కేంద్ర ప్రభుత్వం మూడుసార్లుకోర్టులో అఫిడవిట్లు దాఖలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసుగా నిలిచింది.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై పెత్తనం చేయరాదు, కానీ రాజధాని నిర్మాణ విషయంలో హామీ ఇచ్చిన బిజెపి కి నైతిక బాధ్యత ఉంది.జగన్ రాజదానిపై మాట తప్పారు, ప్రజలను మోసగించారు.టిడిపి పెట్టిన లాండ్ పూలింగ్ రైతులకు రక్షణ కల్పించడంలో విఫలం అయింది.టిడిపి దారిలోనే వైసిపి నడుస్తోంది,పూలింగ్ రాష్ట్రం మొత్తం వైసిపి విస్తరింప చేసింది. చట్టబద్ధమైన హామీలు కావడం లేదు.రాజదాని పెన్షన్ను 5వేల రూ" పెంచుతామని,అసైన్ రైతులకు సమాన ప్యాకేజ్, పేదలకు ఇళ్లు, ఉపాధి, ఉచిత విద్య,వైద్యం హామీలు అమలుకు నోచుకోలేదు.అమరావతి రాజధాని ప్రజల పై వైఎస్సార్ ప్రభుత్వం కక్ష సాధిస్తోంది.గత 7 నెలలుగా రాజధాని గ్రామాలలోని పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి వేతనాలు ఇవ్వడం లేదు.సీఆర్డీఏలోని కాంట్రాక్టు ఉద్యోగులను క్రమంగా తొలగిస్తున్నారు.నిర్మాణం పూర్తయి ఖాళీగా ఉన్న ఐదువేల ఇళ్ళను రాజధానిలోని పేదలకు కేటాయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమరావతి ప్రాంత ప్రజలను, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేస్తోంది. రాజధాని ముక్కలు చేయడం వికేంద్రీకరణ కాదు, వెనకబడిన ప్రాంతాలు నిధులు సాధించడం , స్థానిక సంస్థలకు అధికారాలు ఇచ్చి, నిధులుబదలాయించడం నిజమైన వికేంద్రీకరణ.ఫెడరలిజం స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాష్ట్రాలహక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వంతో జత కట్టిన వైసీపీకి వికేంద్రీకరణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు.హోదా, విభజన హామీలు అమలు, వెనకబడిన ప్రాంతాల నిధులు తదితర విషయాలలో కేంద్రంతో రాజీ పడి, వైసిపి రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెడుతోంది. రైతు వ్యతిరేక బిల్లులకు పార్లమెంట్లో ఆమోద ముద్ర వేసిన టిడిపి వైసిపిలు రైతు ద్రోహులుగా మిగిలిపోతాయి.అమరావతికి ద్రోహం చేసిన బీజేపీపై పల్లెత్తు మాట మాట్లాడకుండా టిడిపి అమరావతి రైతులకు ఎలా మద్దతుగా నిలబడుతుందిబి.జె.పి.తో జత కట్టిన తర్వాత జనసేన కూడా అమరావతి విషయంపై తోక ముడిచింది.నవంబర్ 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రాజధానిలో బీజేపీ ద్రోహం, కేంద్రం రైతు వ్యతిరేక చట్టాలు, ఉచిత విద్యుత్ కు ఎసరు పెట్టడం, హోదా, విభజన హామీల విషయంలో మోసం, వైసీపీ, టీడీపీ లొంగుబాటు అంశాలపై అమరావతిలో ప్రచార ఆందోళన కార్యక్రమాలను సిపిఎం చేపడుతుంది. రాజధాని అమరావతినే కొనసాగించాలని, అమరావతి రైతు, కూలీలకు, పేదలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయాలని కోరుతూ ఈ ఆందోళన సాగుతుంది. ఈ పత్రికా విలేకరుల సమావేశంలో అమరావతి కమిటీ కార్యదర్శి ఎం. రవి , కమిటీ సభ్యులు రామారావు,భాగ్యరాజు, సుందరయ్య, వీర్ల అంకయ్య, కృష్ణ , వెంకటేశ్వర్లు, సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 2020-21 ఆర్థిక సంవత్సరంనకు జిల్లా వార్షిక ఋణ ప్రణాళికా లక్ష్యం

### జిల్లా కలెక్టర్ డా.నారాయణ భరత్ గుప్తా



తిరుపతి (ప్రజాపాలన) : 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లా వార్షిక ఋ ణ ప్రణాళికా లక్ష్యం రూ.20 వే ల కోట్లు కాగా గత ఆరు మా సాలలో రూ.9,969.62 కోట్లు ప్రగతిని సాధించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.నారాయణ భరత్ గుప్త స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం తిరు పతి ఆర్డీఓ కార్యాలయం లో లీడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో బ్యాంకర్లతో జిల్లా స్థాయి సమీ క్షా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ 2020-21 ఆర్థిక సంవ త్సరం లో వ్యవసాయ రంగా నికి సంబంధించి రూ.12, 430.52 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ. 5,605.14 కోట్లు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించి రూ. 2,909.91 కోట్లు లక్ష్యం కాగా రూ. 1490.86 కోట్లు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు సంబంధించి రూ.810 కోట్లు లక్ష్యం కాగా రూ.526.50 కోట్లు ప్రగతి సాధించడమైనదని తెలిపారు. వ్యవసాయ అను బంధాల రంగాల అభివృద్ధికి బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేయాలని తెలి పారు.దీనితో పాటు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ కార్య క్రమాల లబ్ధిని లబ్ధిదారుల వ్యక్తిగత ఖాతాలలోకి జమ చేయడం జరుగుతున్నందున అర్హులైన ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతాలను తెరిచే విధంగా చ ర్యలు చేపట్టాలన్నారు. స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ రుణాల పంపి ణీలో భాగంగా గ్రామీణ ప్రాం తాలలో 2020-21 ఆర్థిక సంవత్సరానికి రూ.1698.52 కోట్లు లక్ష్యం కాగా.. 2020 ఆగష్టు మాసంతం నాటికి రూ. 553.06 కోట్లు ప్రగతి సాధించ డమైనదని, పట్టణ ప్రాంతాల లో రూ. 197.76 కోట్లు పంపిణీ లక్ష్యం కాగా 2020 సెప్టెంబర్ మాసాంతానికి రూ.154.64 కోట్లు పంపిణీ చేయడం జరిగిం దని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలకు సంబం ధించిన ఆర్థిక సహాయంను లబ్ధి దారులకు త్వరగా అందించేం దుకు బ్యాంకర్లు కృషి చేయాల న్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి కింద కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ అను బంధ రంగాలకు సంబంధించి పోస్ట్ హార్వెస్టింగ్ కొరకు రూ.2 కోట్ల రుణం వరకు 3% శాతం వడ్డీ మాఫీ ఉంటుందని తెలి పారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి కింద ఋణ సదుపాయం పొందేందుకు వ్యవసాయ, ఇతర అనుబంధ రంగాలకు సంబంధించిన అధి కారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో వ్యవసాయ,ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖలకు చెందిన అధికారులు ఈ పథకం కు సం బంధించి క్షేత్ర స్థాయిలో మరిం త అవగాహన కల్పించాలని సూచించారు.వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి కింద ఆర్థిక సహాయం పొందేందుకు www.agriinfra.dap.gov.in వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా జా యింట్ కలెక్టర్ లు (అభివృద్ధి, సంక్షేమం) వి.వీరబ్రహ్మం, ఎన్. రాజశేఖర్, లీడ్ బ్యాంక్ మేనే జర్ గణపతి, ఇండియన్ బ్యాంక్ డిప్యూటీ జోనల్ మేనేజర్ కె. శ్రీనివాస్, నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ సునీల్, ఆంధ్ర బ్యాంక్ డి జి ఎం శర్మ, డి ఆర్ డి ఏ, మెప్మా పి డి లు తులసి, జ్యోతి, వ్యవసా య, పట్టు పరిశ్రమ, పశు సం వర్ధక శాఖల జె డి లు విజయ్ కుమార్, అరుణ కుమారి, వెంక ట్రావ్, ఉద్యానవన శాఖ డి డి శ్రీనివాసులు, జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి,ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ కార్పొరేషన్ లకు చెందిన ఈడి లు, వివిధ బ్యాంకులకు చెందిన అధి కారులు పాల్గొన్నారు.

# పోలీసులు త్యాగాలు మరువలేనివి, ఎస్ఐ ఉజ్వల్ కుమార్

### పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు.




కొల్లూరు అక్టోబర్ 21 (ప్రజాపాలన): సమాజ రక్షణలో పోలీసులు పాత్ర కీలకమని ఎస్ఐ ఉజ్వల్ కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కొల్లూరులో పోలీసులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉజ్వల్ మాట్లాడుతూ ప్రజల కోసం పోలీసులు చేసిన త్యాగం వెలకట్టలేని వని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనది అని, పోలీసులు దేశం కోసం ప్రజల రక్షణ కోసం పని చేస్తున్నారన్నారు. పోలీసులను ప్రజలు గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు. పోలిస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేని వని ఈ సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం పోలీసుల త్యాగాలను, బాధ్యతలను, సేవలను ప్రజలకు వివరించటమే అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లు, శోభన్ బాబు, జనార్ధన్, రవి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 200 మంది విద్యార్థులకు కరోనా పరీక్ష



బెల్లంకొండ (ప్రజాపాలన) : మండలంలోని బుధవారం నాడు మండల కేంద్రంలోని ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు కు మరియు ఉపాధ్యాయులు లకు సుమారు 200 మందికి టెస్టు చేయడం జరిగింది చంద్రా రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రదీప్ తెలిపారు నవంబర్ 2 తేదీ నుండి స్కూలు తెరుచుకున్న ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 7, 8,9, తరగతులు విద్యార్థులకు ఉపాధ్యాయులకు కరోనా టెస్టు చేయడం జరిగిందని చెప్పారు మొదటిరోజు కావడంతో 200 వందల మందికి కరోనా టెస్ట్ లు చేయడం జరిగిందని చెప్పారు సుమారు మండలంలో ఏడవ తరగతి 8వ తరగతి తొమ్మిదవ తరగతి కి చెందిన విద్యార్థులు మండలం లో వెయ్యి మంది ఉన్నారని అలాగే ఉపాధ్యాయులు 200 మంది ఉన్నారని వీరందరికీ కూడా కరోనా టెస్టులు చేయడం జరిగిందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు పర్యటన,.

### కుళ్ళిపోయిన పైరును పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.



కొల్లూరు అక్టోబర్ 21 (ప్రజాపాలన): కృష్ణా నదీ తీరప్రాంత లంక గ్రామాలలో వరద తాకిడికి గురైన పంట పొలాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు మస్తాన్ వలి ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించారు. బుధవారం మండల పరిధిలోని సగ్గునలంక, పోతార్లంక, ఈపురులంక, చిలుమూరు లంక, కొల్లిపర మండల పరిధిలోని అన్నవరపు లంక, బొమ్మునివారిపాలెం,గ్రామాల్లో ని వరద తాకిడికి గురైన పంట పొలాలను పరిశీలించి వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతులతో మాట్లాడారు. పంటలు నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ద్వారా విత్తనాలను, ఆర్థిక సహాయాన్ని రైతులకు అంద జేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వేమూరి నియోజకవర్గ ఇంచార్జ్ తాడికొండ వెంకటేశ్వరరావు, తెనాలి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చందు సాంబశివరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగేష్, వేమూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలకా రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరామమూర్తి, చిలకా శ్రీధర్, యార్లగడ్డ గోపి,కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 4 లక్షలఆర్థిక సహాయం అందిస్తున్న ఎమ్మెల్యే



కొల్లూరు అక్టోబర్ 21 (ప్రజాపాలన) : కొల్లూరు మండల పరిధిలో ని అవులవారిపాలెం గ్రామానికి చెందిన సనక శంకరావు వరద తాకిడికి గురై మృతి చెందటం తో ప్రభుత్వ సహాయం 4 లక్షల రూపాయల చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మేరుగ నాగార్జున బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి విపత్తు పరిస్థితుల్లో ఈ విధంగా జరగడం చాలా దురదృష్టకరమని మృతుని కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు, ప్రభుత్వం నుండి వచ్చే సహాయసహకారాలు నేరుగా బాధితులకు అందే విధంగా చేస్తాను అని ఆయన హామీ ఇచ్చారు, కార్యక్రమంలో మండల కన్వీనర్ సనక వెంకట్రావు, వైసీపీ నాయకులు సింగం కృష్ణ, తూము నాగేశ్వరరావు, బావిరెడ్డి వెంకట్రామయ్య, గాజుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మాస్కకవచం అను అంశంపై ర్యాలీ కార్యక్రమం

రాజుపాలెం (ప్రజాపాలన) : మండల కేంద్రమైన రాజుపాలెంలో కరోన నివారణ చర్యలలో భాగంగా " మాస్కె కవచం " అను అంశంపై ర్యాలీ కార్యక్రమం ఎండిఓ ఆఫీసు నుండి గ్రామంలో ని పంచాయతి కార్యాలయం, పోలీసుస్టేషన్ మీదగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎంపిడిఓ శ్రీనివాసరావు తహశీల్దార్ నగేశ్ క్రాంతి పథం ఎపిఎం సునీత ఈఓపిఆర్ డి కే శ్రీనివాసరావు మండల అధికారులు పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు. "మన మాస్కె - మన కవచం", "మాస్క్ ను ధరిద్దాం - కరోనను తరిమి కొడదాం", "అవసరముంటే తప్ప - ఇంటినుంచి బయటకు రావద్దు" అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాస్క్ కవచం కార్యక్రమం



బెల్లంకొండ (ప్రజాపాలన) : మండలం లోని మెయిన్ సెంటర్ లో మాస్కు కవచం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ మాస్క్ ధరించాలని ఎంపీడీవో గబ్రు నాయక్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గబ్రు నాయక్ గారు మరియు ఎమ్మార్వో టమండల తహసీల్దార్ఉ, మరియు బెల్లంకొండ స్థానిక నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు బడబచ్చ గారు మరియు వాలంటీర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ రోజు ధనలక్ష్మీ గా వాసవాంబ

### పలు దేవాలయాలలో దేవి నవరాత్రి మహోత్సవాలు



మాచర్ల (ప్రజాపాలన) : పట్టణంలోని పాత మాచర్లలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో దసర సందర్భంగా ఆలయ కమిటీ, అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం శ్రీవాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారు ధనలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారురఝామునుండే భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పోలా సత్యనారాయణ, విడేల కృష్ణల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. కోవిడ్ నిబంధనలకనుగుణంగా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పూజా అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రధాన రహదారిలోని శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి ఆలయంలో, సాయిబాబా దేవాలయంలో, ఆదిలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో, కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవార్లకు అలంకరణలు చేశారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కోవిడ్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి



మాచర్ల (ప్రజాపాలన) : పట్టణంలోని ప్రజలకు కరోనా వచ్చి తగ్గిన వారు కూడా జాగ్రత్తలు పాటించాలని, తమకు రాదులే అని అజాగ్రత్తగా ఉండకూదని పురపాలక సంఘ కమీషనర్ గిరికుమార్ తెలిపారు. బుధవారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కరోనా గురించి అజాగ్రత్తగా ఉండకూడదన్నారు. మాస్క్లేకుండా బయటకు రాకూడదన్నారు. తహశీల్దార్ పిసిహెచ్ వెంకయ్య మాట్లాడుతూ అనవసరంగా బయటకు రాకూడదన్నారు. బయటకు వచ్చిన వారు పనులు చూసుకొని వెళ్ళిపోవాలన్నారు. బయటకు వచ్చిన వారు బజారులో ఉమ్మివేయరాదన్నారు. పట్టణంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలన్నారు. మున్ముందు కరోనా పెరగకుండా తీసుకునే చర్యలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్నీ వార్డులలోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు మేనేజర్ సుబ్బారావు, ఆర్ఓ రమణబాబు, సిసిలు నూర్జహాన్, విజయలక్ష్మి, ఆర్పిలు, ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ రామస్వామికి సన్మానం





రాజుపాలెం (ప్రజాపాలన) : స్థానిక శాసనసభ్యులు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన బత్తుల రామస్వామి సన్మాన సభ ఘనంగా ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ రాజుపాలెం మండలం లోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బత్తుల రామస్వామి గతంలో రెండు పర్యాయాలు సర్పంచిగా,ఓసారి ఎంపీపీగా చేసి ఉన్నారు కావున, మంచి మనిషి, అందరికీ సుపరిచితుడు, అందర్నీ నవ్వుతూ పలకరించె మంచి మనిషి, అందువలన అతను అడగకపోయినా అతని పేరుని ఇవ్వటం జరిగిందని తెలిపారు, అదేవిధంగా బత్తుల రామస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు మొత్తం కూడా వై యస్ జగన్మోహన్ రెడ్డి అండగా ఉన్నారని, ఏలూరు సభలో బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పిన మాట ప్రకారం బీసీలకు 56 కార్పొరేషన్ ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారని, ఎప్పటికీ బీసీలు జగన్ వెంటే ఉంటారని, అదేవిధంగా సత్తెనపల్లి శాసనసభ్యులు అంబటి రాంబాబును నేను అడుగు పోయిన ఇంత పెద్ద పదవి ఇచ్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని, ఎప్పటికీ అతని రుణం తీర్చుకోలేనిది, నియోజకవర్గంలోని వడ్డెరలు మొత్తం నీ వెంటే ఉంటారని తెలిపారు, అదేవిధంగా మా వడ్డెర కులానికి అండగా ఉంటానని తెలిపారు.

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**గురువారం 22, అక్టోబరు 2020**



# జనాభా నియంత్రణే శరణ్యం

ప్రతి సంవత్సరం ప్రపంచంలో 135 మిలియన్ల పిల్లలు పుడతారు. భారతదేశంలో ప్రతిరోజూ సగటున 70,000 మంది పిల్లలు పుడుతున్నారు. ప్రతి సంవత్సరం భారతదేశంలోనే 2.55 కోట్ల మంది పిల్లలు పుడతారు. ప్రపంచంలో ఏ దేశానికి అపరిమిత వనరులు లేవు. భారతదేశం కూడా దీనికి మినహాయింపు కాదు. భారతదేశానికి పరిమిత వనరులు కూడా ఉన్నాయి. భారతదేశం విస్తీర్ణం ప్రపంచ వైశాల్యంలో కేవలం 2.45% మాత్రమే అయితే ప్రపంచంలోని 18% (140 కోట్లు) అందులో నివసిస్తుంది. ప్రపంచంలో అందుబాటులో ఉన్న నీటి వనరులలో భారతదేశం కేవలం 4% మాత్రమే ఉంది. ప్రపంచ జనాభా 100 కోట్లకు చేరుకోవడానికి 2 మిలియన్ సంవత్సరాలు పట్టింది, కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే కేవలం 220 సంవత్సరాలలో (1804 నుండి 2024 వరకు) ప్రపంచ జనాభా 100 కోట్ల నుండి 800 కోట్లకు పెరుగుతుంది. ఒక అంచనా ప్రకారం 2020లో, భారతదేశ మొత్తం జనాభా 140 కోట్లు. 1000 సంవత్సరాల క్రితం భారతదేశ జనాభా 7.5 కోట్లు, ఇది 1501లో 11 కోట్లకు పెరిగింది. 1801లో భారతదేశ మొత్తం జనాభా సుమారు 20 కోట్లు. 1901లో భారతదేశ మొత్తం జనాభా 23.84 కోట్లు, ఇది 1951 లో 36.10 కోట్లకు పెరిగింది. దేశ మొత్తం జనాభా 1971లో 54.81 కోట్లు, 2001 లో 102.87 కోట్లు, 2011లో 121 కోట్లు. దేశ జనాభా 2025 నాటికి 150 కోట్లకు, 2050 నాటికి 170 కోట్లకు చేరుకుంటుంది. ప్రపంచ జనాభా ప్రస్తుతం 7.8 బిలియన్లకు దగ్గరగా ఉంది. మొత్తం 1350 జనాభా 3.7 కోట్లు. 1804లో ప్రపంచ జనాభా 100 కోట్లు లేదా 1 బిలియన్లకు పెరిగింది. జనాభాను 1 బిలియన్ నుండి 2 బిలియన్లకు పెంచడానికి 123 సంవత్సరాలు పట్టింది. 1927లో ప్రపంచ జనాభా 2 బిలియన్లకు పెరిగింది. మొత్తం ప్రపంచ జనాభా 2 బిలియన్ల నుండి 3 బిలియన్లకు పెరగడానికి 33 సంవత్సరాలు పట్టింది, 1960లో ప్రపంచ జనాభా 3 బిలియన్లకు పెరిగింది. 14 సంవత్సరాల తరువాత 1974 లో ప్రపంచ జనాభా 4 బిలియన్లు, 13 సంవత్సరాల తరువాత ప్రపంచ జనాభా 1987 లో 5 బిలియన్లు, 12 సంవత్సరాల తరువాత ప్రపంచ జనాభా 1999 లో 6 బిలియన్లు, 12 సంవత్సరాల తరువాత ప్రపంచ జనాభా 2011లో 7 బిలియన్లు, 13 సంవత్సరాల తరువాత 2024 లో ప్రపంచంలోని మొత్తం జనాభా 8 బిలియన్లకు చేరుకుంటుంది. 2040 నాటికి ప్రపంచ జనాభా 9 బిలియన్లు, 2050 నాటికి ప్రపంచ జనాభా 10 బిలియన్లు అవుతుంది. చైనా, భారతదేశంలో జనాభా విలీనం అయితే, ప్రపంచ జనాభాలో 36% ఈ 2 దేశాలలో నివసిస్తున్నారు. కానీ జనాభా నియంత్రణ చట్టాన్ని ఆమోదించడం ద్వారా చైనా 1976లో జనాభా పెరుగుదలను అధిగమించింది. భారతదేశం స్థానం దీనికి పూర్తి విరుద్ధం. భారతదేశం, చైనా జనాభాను పరిశీలిస్తే, 2019 సంవత్సరంలో చైనా మొత్తం జనాభా 143 కోట్లు కాగా, భారతదేశ మొత్తం జనాభా 137 కోట్లు. జనవరి 1, 2020 న, భారతదేశంలో 67,385 మంది పిల్లలు జన్మించగా, చైనాలో 46,299 మంది పిల్లలు మాత్రమే జన్మించారు. 2024 నాటికి, భారతదేశ జనాభా ఖచ్చితంగా చైనా జనాభాను మించిపోతుంది. మేము ఈ ప్రాంతం గురించి మాట్లాడితే, చైనా వైశాల్యం 9596961 చదరపు కిలోమీటర్లు, భారతదేశం వైశాల్యం 3287263 చదరపు కిలోమీటర్లు. ఈ కోణంలో, వైశాల్యం ప్రకారం భారతదేశం చైనాలో మూడింట ఒక వంతు మాత్రమే. నీటి లభ్యత గురించి మనం మాట్లాడితే, ప్రపంచంలోని 7% నీరు చైనాలో లభిస్తుండగా, భారతదేశంలో 4% నీరు మాత్రమే లభిస్తుంది. భారతదేశం, చైనాలో జనాభా సాంద్రత గురించి మాట్లాడితే, చైనా పరిస్థితి భారతదేశం కంటే 3 రెట్లు మంచిది. చైనాలో జనాభా సాంద్రత చదరపు కిలోమీటరుకు 148 మంది ఉండగా, భారతదేశంలో జనాభా సాంద్రత చదరపు కిలోమీటరుకు 440 మంది. కఠినమైన జనాభా నియంత్రణ చట్టం, ఒక్కరు పిల్లల విధానం నుండి చైనా నుండి మనం ఎందుకు నేర్చుకోము? 1976 నుండి చైనాలో జనాభా నియంత్రణ చట్టం అమలులోకి వచ్చింది. లేదా నేడు చైనా జనాభా కనీసం 200 కోట్లు ఉండేది. 1979 నుండి, 1 చైల్డ్ పాలసీ అమలులో ఉంది, ఇది 2015 లో రద్దు చేయబడింది. ఇద్దరు పిల్లల విధానం చైనాలో 2016 నుండి అమలులో ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ గత ఏడాది ఆగస్టు 15 న తన ప్రసంగంలో, వేగంగా జనాభా పెరుగుదల చాలా ఆందోళన కలిగించేదిగా అభివర్ణించారు. ప్రధాని పరిమిత కుటుంబాన్ని జాతీయ సేవ, దేశభక్తితో ముడిపెట్టారు. జనాభాను నియంత్రించలేక పోవడం వల్ల నేడు దేశం పేదరికం సమస్య, నిరక్షరాస్యత సమస్య, పోషకాహార లోపం, నిరుద్యోగ సమస్య, కాలుష్య సమస్య, ఆర్థిక వ్యవస్థ మందగించే సమస్య, కల్తీ సమస్య వంటి అనేక సమస్యలతో ముడిపడి ఉంది. ఆకలి సమస్య, ట్రాఫిక్ సమస్య మొదలైనవి. ఈ సమస్యలన్నిటికీ మూల కారణం అధిక జనాభా. అన్ని తరువాత జనాభా పెరుగుదల ప్రాథమిక సమస్యను మనం ఎంతకాలం ఎదుర్కొంటాము? కళ్ళు మూసుకోవడం మాత్రమే సమస్యకు పరిష్కారమా? ఈ దేశంలో రాజ్యాంగం వందల సార్లు సవరించబడింది. వందలాది వేర్వేరు చట్టాలు అమలు చేయబడ్డాయి, కానీ అన్ని సమస్యలకు మూల కారణం జనాభా పెరుగుదలపై సమర్థవంతమైన చట్టాలు ఎందుకు అమలు చేయబడటం లేదు? ప్రభుత్వం ఒక కోటి మందికి ఉపాధి ఇచ్చే సమయానికి, 2 కోట్ల మంది కొత్త నిరుద్యోగులు వరుసలో నిలబడతారు. ప్రభుత్వం ఒక కోటి మందికి ఇల్లు ఇచ్చే సమయానికి, 5 కోట్లు నిరాశ్రయులవుతారు, పుడతారు. ప్రభుత్వం 2 కోట్ల మందిని దారిద్ర్యరేఖకు పైకి తీసుకువచ్చే సమయానికి 4 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువన చేరారు. దేశంలో 125 కోట్ల ఆధార్ కార్డులు తయారు చేయబడ్డాయి. ప్రభుత్వం ప్రకారం, 2020 లో 90% మందికి ఆధార్ కార్డు ఉంది, అంటే 10% మందికి ఆధార్ కార్డు లేదు, అంటే 12.5 కోట్ల వరకు. అంటే దేశ జనాభా 140 కోట్లకు చేరుకుంది. వచ్చే ఏడాది జరగబోయే 2021 జనాభా లెక్కల ప్రకారం అన్ని వాస్తవాలు తెలుస్తాయి. ఇవే కాకుండా, బంగ్లాదేశ్, మయన్మార్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ నుండి కోటి సంఖ్యలో అక్రమంగా దేశానికి వెలుపల నుండి కోట్లాది మంది చొరబాటుదారులు వచ్చారు. జనాభాపరంగా దేశం ప్రపంచంలో రెండవ స్థానంలో ఉంది. జనాభా సాంద్రతలో 33 వ స్థానం, సంతానోత్పత్తిలో 103 వ స్థానం, శిశు మరణాలలో 113 వ స్థానం, సిగరెట్ వినియోగంలో 12 వ స్థానం, మద్యపానంలో 76 వ స్థానం, గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 102 వ స్థానం, ఆత్మహత్యలో 19 వ స్థానం, హ్యూమన్ క్యాపిటల్ ఇండెక్స్‌లో 103 వ స్థానం, విద్యా సూచికలో 145 వ స్థానం, ప్రపంచ సంతోష సూచిక 140వ స్థానం, మానవ అభివృద్ధి సూచికలో 129 వ స్థానం, సామాజిక పురోగతిలో 53 వ స్థానం, గ్లోబల్ యూత్ డెవలప్‌మెంట్‌లో 134 వ, నిరాశ్రయులలో 8 వ, లింగ అసమానతలో 76 వ, గ్లోబల్ బానిసత్వ సూచికలో 4 వ, జిడిపిలో భారత్ మూడవ స్థానంలో, ప్రజా రుణంలో 82 వ స్థానంలో, తలసరి ఆదాయంలో 122 వ స్థానంలో, అక్షరాస్యతలో 168 వ స్థానంలో, దిగుమతుల్లో 11 వ స్థానంలో, ఎగుమతుల్లో 18 వ స్థానాల్లో ఉంది. జనాభా నియంత్రణ చట్టం అమల్లోకి వచ్చినప్పుడు, ఈ చట్టాన్ని ఉల్లంఘించే ఎవరైనా నిరుత్సాహపడాలని, ఈ చట్టాన్ని అనుసరించే వారిని ప్రోత్సహించాలి. జనాభా నియంత్రణ చట్టాన్ని ఎవరు ఉల్లంఘిస్తారో వారు లోక్‌సభ, రాజ్యసభ, విధానసభ, గ్రామసభ, నగర్ పంచాయతీలకు ఎలాంటి ఎన్నికలలో పోటీ చేయకుండా నిరోధించాలి. అలాంటి వారికి ప్రభుత్వ ఉద్యోగం రాకూడదు, ఉద్యోగంలో ఉంటే వారికి పదోన్నతి రాకూడదు. ప్రభుత్వ సదుపాయాలన్నీ రద్దు చేయాలి. ఓటు హక్కును హరించాలి. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటరు కార్డు, బ్యాంక్ ఖాతా, విద్యుత్ కనెక్షన్, మొబైల్ కనెక్షన్ కొత్తగా చేయకూడదు, సృష్టించబడితే రద్దు చేయాలి. పార్టీలో పెద్ద పదవి ఉండకూడదు. ఆరోగ్య కేంద్రాలలో గర్భనిరోధక మాత్రలు ఉచితంగా లభించేలా ప్రభుత్వాలు చూడాలి. ఇంటిలో ఒకే సంతానం ఉన్నవారి విద్య, ఖర్చులను ప్రభుత్వం భరించాలి. ఆమె కుమార్తె అయితే, ఆమెకు విద్యతో పాటు మిగతా అన్ని సౌకర్యాలను ప్రభుత్వం అందించాలి. చైనా ఈ రోజు ఆర్థికాభివృద్ధిలో ఇంతవరకు వెళ్ళింది ఎందుకంటే కఠినమైన జనాభా నియంత్రణ చట్టం ద్వారా జనాభా పెరుగుదలపై నియంత్రణను ఏర్పాటు చేసింది. అది కాకపోతే, నేడు చైనా జనాభా 143 కోట్లకు బదులుగా 200 కోట్లు అయ్యేది. జనాభా నియంత్రణ చట్టం పరంగా భారత్ చైనా నుండి నేర్చుకోవాలి. 1976 లో అమలు చేయవలసిన జనాభా నియంత్రణ చట్టం 45 సంవత్సరాల తరువాత మాత్రమే 2021 నాటికి ఏర్పడాలని భావిస్తున్నారు. కఠినమైన జనాభా నియంత్రణ చట్టం దేశంలోని అన్ని సమస్యలకు పరిష్కారం. జనాభా నియంత్రణ చట్టం సంజీవని దేశాన్ని ఆలస్యం చేయడం ఇకపై సముచితం కాదు.

# బీసీల గుండెల్లో వైఎస్ జగన్

- నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
- బీసీ కార్పొరేషన్ల ఏర్పాటుకు అభినందనగా చిలకలూరిపేటలో బైక్ ర్యాలీ
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో బీసీలకు అగ్రతాంబూలం
- తానే నిదర్శనమని చెప్పిన చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజని



చిలకలూరిపేట (ప్రజాపాలన) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని నరసరావుపేట శాసనసభ్యురాలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రభుత్వం 139 బీసీ కులాలకు ప్రాధాన్యత, గుర్తింపును ఇస్తూ 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటుచేసిన నేపథ్యంలో చిలకలూరిపేటలో భారీ బైక్ ర్యాలీ, సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ ఏం చేసినా సంచలనమే అని చెప్పారు. ఎలాంటి నిర్ణయమైనా ధైర్యంగా తీసుకుని ముందుకు వెళతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు బీసీలను కేవలం ఓటుబ్యాంకుగా మాత్రమే చూశారని విమర్శించారు.

### బీసీలు ఇకపై తలెత్తుకు తిరుగుతారుః ఎమ్మెల్యే విడదల రజిని

బీసీలు ఇకపై సగర్వంగా తలెత్తుకు తిరుగుతారని చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకోవడంతో ఒక్కసారిగా బీసీల్లో ఆత్మనిబ్బరం పెరిగినట్లయిందని చెప్పారు. ఎలాంటి గుర్తింపు లేకుండా సమాజంలో ఎంతో వెనుకబాటుతనాన్ని గడుపుతున్న ఎన్నో కులాలకు ఈ రోజు ప్రభుత్వం తగిన ప్రాధాన్యం, ప్రాతినిధ్యం కల్పించిందని వివరించారు. చిలకలూరిపేట చరిత్రలో ప్రధానపార్టీల నుంచి ఇప్పటివరకు ఒక బీసీ కులానికి చెందిన వ్యక్తి శాసనసభ్యులుగా పోటీ చేసింది లేదని, తొలి సారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇక్కడ కొత్త చరిత్రను లిఖించారని వెల్లడించారు. ఒక బీసీ మహిళనైన తనకు పోటీ చేసే అవకాశమే కాకుండా తనను ఆయనే గెలిపించారని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో బీసీలకు ఎంత ప్రాధాన్యం, గౌరవం ఉన్నాయో చెప్పడానికి తానే ఒక పెద్ద ఉదాహరణ అని చెప్పారు. బీసీలంతా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ వెంటే ఉన్నారని చెప్పారు.

### చంద్రబాబుకు బీసీలంటే చిన్నచూపుః చంద్రగిరి ఏసురత్నం

ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడికి బీసీలంటే చిన్నచూపు అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, గుంటూరు మిర్చియార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం మండిపడ్డారు. టీడీపీ హయాంలో బీసీలు అణిచివేతకు గురయ్యారని పేర్కొన్నారు. జన్మభూమి కమిటీలు బీసీలపై పెత్తనం చేసేవని, ఏ ప్రభుత్వ పథకం కూడా బీసీలకు సరిగా అందేది కాదని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకం బీసీలకే ఎక్కువగా మేలు జరిగేలా చేస్తోందని తెలిపారు.

### సంతోషంలో బీసీల లోగిళ్లుః తాడిశెట్టి మురళీమోహన్

టీటీడీ ధార్మిక మండలి మాజీ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తాడిశెట్టి మురళి మాట్లాడుతూ బీసీల లోగిళ్లలో నిజంగా పండుగ కళ వచ్చిందని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక బీసీల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని చెప్పారు. ఏకకాలంలో 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటుచేయడం నభూతో నభవిష్యత్తు అని కొనియాడారు. బీసీలంతా పండుగ చేసుకుంటున్నారని చెప్పేందుకు ఈ రోజు చిలకలూరిపేటలో చేపట్టిన ఈ బైక్ ర్యాలీనే నిదర్శనమని చెప్పారు.

### భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు

బైక్ ర్యాలీకి పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. దాదాపు వెయ్యి మోటారుసైకిళ్లు ర్యాలీలో పాల్గొన్నాయి. చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని, నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు చంద్రగిరి ఏసురత్నం, తాడిశెట్టి మురళీమోహన్ స్వయంగా మోటారుసైకిళ్లు నడిపి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. తొలుత స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ మొదలైంది. అడ్డరోడ్డు సెంటర్, కళామందిర్ సెంటర్, చౌత్రా సెంటర్, రిజిస్ట్రార్ ఆఫీస్ మీదుగా ర్యాలీ కొనసాగింది. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చివరిగా సినిమా థియేటర్ల సెంటర్ వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, దివంగత శాసనసభ్యులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నినాదాలు ర్యాలీ హోరెత్తించాయి. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిధులు, విధులు లేని కార్పొరేషన్లతో బీసీ వర్గాలను మోసం చేస్తున్న వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం : తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం నేతలు

చిలకలూరిపేట (ప్రజాపాలన) : రాష్ట్రంలో బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని ఊరురా, ఊరేగింపులు చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, నిధులు, విధులు లేకుండా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, బీసీలను వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం ఎలా మోసగిస్తూందో తెలియజేయడానికి తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం నేతలు పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పలువురు బీసీ నేతలు మాట్లాడుతూ, 2020-21 ఆర్థిక సంవత్సరంలో బీసీల సంక్షేమానికి కాంపోనెంట్ కేటాయింపుల క్రింద 25,331 కోట్ల రూపాయలు కేటాయించిన జగన్ ప్రభుత్వం, ఆ నిధుల్లో 95% సొమ్మును నవరత్నాలకు మళ్ళించడం బీసీలను మోసగించడం కాదా? అని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, గతంలో 2018 -19 బడ్జెట్ లో బీసీ సబ్ ప్లాన్ క్రింద 16,226 కోట్ల రూపాయలు కేటాయిస్తే, 2020-21 బడ్జెట్ లో బీసీ సబ్ ప్లాన్ క్రింద 15,000 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి, అందులో 4,000 కోట్లను ఇతర పథకాలకు మళ్ళించిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. మా ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన కార్పొరేషన్ల ద్వారా 3,000 కోట్ల రూపాయల స్వయం సహాయక ఋణాలను బీసీలకు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం నిధులు లేని కార్పొరేషన్ల తో ఎవరికి మీరు ఋణాలు ఇస్తారు, ఋణాలు ఇవ్వలేని కార్పొరేషన్లు ఎందుకు అని ప్రశ్నించారు.

# బీసీల గుండెల్లో వైఎస్ జగన్ : గోపిరెడ్డి

**బీసీ కార్పొరేషన్ల ఏర్పాటుకు అభినందనగా చిలకలూరిపేటలో బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**



నరసరావుపేట (ప్రజాపాలన) : బీసీల గుండెల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బీసీ కార్పొరేషన్ల ఏర్పాటుకు అభినందనగా చిలకలూరిపేటలో అక్కడి ఎమ్మెల్యే విడదల రజని ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం 139 బీసీ కులాలకు ప్రాధాన్యత, గుర్తింపును ఇస్తూ 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన నేపథ్యంలో చిలకలూరిపేటలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు. వైఎస్ జగన్ ఏం చేసినా సంచలనమే అని, ఎలాంటి నిర్ణయమైనా ధైర్యంగా తీసుకుని ముందుకు వెళతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు బీసీలను కేవలం ఓటుబ్యాంకుగా మాత్రమే చూశారని విమర్శించారు. చిలకలూరిపేట చరిత్రలో ప్రధాన పార్టీల నుంచి ఇప్పటివరకు ఒక బీసీ కులానికి చెందిన వ్యక్తి శాసనసభ్యులుగా పోటీ చేసింది లేదని, తొలి సారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసి మహిళ అయిన విడదల రజనికి ఎమ్మెల్యే గా పోటీ కి అవకాశం కల్పించి గెలిపించారన్నారు. ఈ భారీ బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జ్ చంద్రగిరి ఏసురత్నం, తాడిశెట్టి మురళీమోహన్ లు స్వయంగా మోటారు సైకిళ్లు నడిపి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. చిలకలూరిపేట లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై అడ్డరోడ్డు సెంటర్, కళామందిర్ సెంటర్, చౌత్రా సెంటర్, రిజిస్ట్రార్ ఆఫీస్ మీదుగా ర్యాలీ కొనసాగింది. తహశీల్దార్ కార్యాలయం వద్ద వున్న అంబేద్కర్ విగ్రహానికి, సినిమా థియేటర్ల సెంటర్ వద్ద వున్నదివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, దివంగత శాసనసభ్యులు సోమేపల్లి సాంబయ్య ల విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోవిడ్-19 అవగాహన వారోత్సవాల ర్యాలీ



నరసరావుపేట (ప్రజాపాలన) : కోవిడ్-19 అవగాహనా వారోత్సవాల ర్యాలీ ని ఫ్రంట్లైన్ వారియర్స్ ద్వారా పట్టణం లో బుధవారం నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీ స్థానిక ఏరియా హాస్పిటల్ నుండి మల్లమ్మ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక దూరం పాటిస్తూ, మాస్కులు ధరిస్తూ, శానిటైజర్ ని వాడుతూ కోవిడ్ మహమ్మారి నుండిమనల్ని మనం కాపాడుకోవాలని, అందుకు సంబంధించి పట్టణ ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ కోవిడ్ అవగాహనా వారోత్సవాలు ఈ నెల 31 వరకు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ ఆర్ వి రమణ నాయక్, వైద్యాధికారి హనుమ కుమార్ లు ప్రసంగించారు. ఈ అవగాహనా ర్యాలీలో వైద్యాధికారులు, సచివాలయ వార్డు హెల్త్ సెక్రటరీలు, వార్డు ఉమెన్ ప్రొటెక్షన్ సభ్యులు, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది, రెడ్ క్రాస్ సభ్యులు కిరణ్ , ఇతర స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# జ్వరాల ఆసుపత్రికి కేటాయించిన అంబులెన్స్‌ను ప్రారంభించిన బాపట్ల ఎం.పి



గుంటూరు, అక్టోబర్ 21 (ప్రజాపాలన) ః కోవిడ్ నివారణ చర్యలలో భాగంగా కోవిడ్ బాధితుల కోసం గుంటూరు జ్వరాల ఆసుపత్రికి బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ నందిగామ సురేష్ ఎం.పి ల్యాండ్స్ నిధులు నుండి కేటాయించి మంజూరు చేసిన అంబులెన్స్‌ను బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ నందిగామ సురేష్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గుంటూరు జ్వరాల ఆసుపత్రికి అంబులెన్స్ కావాలని కోరగా కలెక్టర్ గారి సూచనలపై ఎం.పి ల్యాండ్స్ నిధుల నుండి మంజూరు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ గారు ఈరోజు అంబులెన్స్‌ను ప్రారంభించడం సంతోషకరంగా ఉందన్నారు. గుంటూరు కలెక్టరేట్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగామ సురేష్, వై.యస్.ఆర్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, జ్వరాల ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రఘు, ప్రొఫెసర్ డా.భూషణ్ రాజు పాల్గొన్నారు.

# డిఐజి డా॥త్రివిక్రమ వర్మను అభినందించిన మద్య విమోచన ప్రచార కమిటీ చైర్మన్



గుంటూరు (ప్రజాపాలన) : గుంటూరు రేంజ్ డిఐజిగా నియమితులైన డా॥త్రివిక్రమ వర్మ ను మద్య విమోచన ప్రచార కమిటీ చైర్మన్ వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ఈనెల 21న డిఐజి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన బహుముఖ కార్యక్రమాల ఫలితంగా రాష్ట్రంలో 40 శాతం లిక్కర్ వినియోగం, 60 శాతం బీర్ వినియోగం తగ్గటం వలన రాష్ట్రంలో నేరాలు సైతం 18 శాతం తగ్గాయని డిఐజి డా" త్రివిక్రమ వర్మకు వివరించారు. రాష్ట్రంలో దశల వారీ మద్య నిషేధం అమలులో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ పాత్ర గణనీయంగా పెరిగిందన్నారు. పోలీస్ పాత్ర పెరగటం హర్షణీయమని తద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని వివరించారు."సెబ్ " ఏర్పడక ముందు జనవరి 2020 నుండి మే15 వరకు సగటున ప్రతి నెల 3800 కేసులు నమోదుఅయ్యాయని ,3500 మంది అరెస్టు అయ్యారని ప్రతి నెల ఆరు వేల లీటర్ల అక్రమ మద్యం దొరికిందని 700 వాహనాలను పట్టుకున్నారని అదే "సెబ్ " ఏర్పడిన తర్వాత మే 15 నుండి అక్టోబర్ 20 వరకు ప్రతి నెలా సగటున 10200 కేసులు నమోదు అవుతున్నాయని, 12800 మంది అరెస్టు అవుతున్నారని, ప్రతి నెల 82 వేల లీటర్ల అక్రమ మద్యం దొరుకుతుందని, ప్రతి నెల 3600 వాహనాలను పట్టుకోవడం జరుగుతుందని సవివరంగా తెలిపారు. మద్యం అక్రమార్కులపై "సెబ్ " ఉక్కుపాదంమోపుతుందన్నారు. డిఐజి డా" త్రివిక్రమ వర్మ స్పందిస్తూ గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో ఎలాంటి అక్రమాలు జరిగినా మా దృష్టికి తీసుకొని వస్తే సత్వర చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.


అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు

1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి. ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి. సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం

అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.

జై భీం, జై ఫూలే, జై బహుజన

సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

## 'పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు'

### నిర్వహించిన గుడ్లూరు పోలీస్ సిబ్బంది



గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు పరిధిలో ఉన్న పోలీస్ సిబ్బంది నేడు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణ లో భాగంగా అమరులైన వీరులను స్మరించుకొని వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా తెలిపారు.అమరవీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ. ఎస్. ఐ. మురళి, ఏ. ఎస్. ఐ. శ్రీనువాసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల అన్నీ శాఖల ప్రభుత్వ అధికారులతో భేటి : ఎమ్‌డిఓ వెంకటేశ్వర్లు



గుడ్లూరు (ప్రజాపాలన) : మండలకేంద్రమైన గుడ్లూరులోని వెలుగుకార్యాలయంలో నేడు ఉదయం 10గంటలకు మండలంలోని అన్నీ పంచాయతీ అధికారులు, సర్వేర్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అధికారులు,అగ్రికల్చర్ అధికారులు, ఉద్యానవనశాఖ అధికారులు,టెక్నికల్ అసిస్టెంట్లు,కంప్యూటర్ ఆపరేటర్లు,ఉపాధిహామీసెక్షన్ అధికారులు, అందరు కూడా ఖచ్చితంగా హాజరు కావాలని ఎం. పి. డి. ఓ.వెంకటేశ్వర్లు తెలిపారు.

## అనూష హాస్పిటల్ గొప్ప ప్రారంభం!

### డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి




విజయనగరం (ప్రజాపాలన) : బుధవారం స్థానిక గురాచారి వీధి, కోటగుమ్మం ఎదురుగా, 'అనుష హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొని, ఆహ్వానితులకు వారి యొక్క ఆశీర్వాదం తెలియజేసిన, విజయనగరం మాజీ పార్లమెంట్ సభ్యులు డా॥బొత్స ఝాన్సీ లక్ష్మీ ఈ కార్యక్రమంలో శ్రీ డా॥తిరుమల ప్రసాద్, మరియు డా"యన్. రాజేంద్ర చక్రవర్తి, డా॥అనుష గార్ల కుటుంబ సభ్యులు పాల్గొనటం జరిగింది.

## గాజువాక అగనంపూడిలో విషాదం

### భార్యను కడతేర్చిన భర్త



విశాఖపట్నం (ప్రజాపాలన) : విశాఖపట్నం గాజువాకలో విషాద సంఘటన చోటు చేసుకుంది, అత్తంటి వేదింపులకు మరో మహిళ బలి భార్య కడతేర్చి ఆత్మహత్యగా చిత్రికరించిన భర్త భర్త చేతిలో మరో ఆళి భలి. అగనంపూడి మిని జగదాంబ సెంటర్ నివసిస్తున్న లక్ష్మణరావుకి 9 ఏళ్ళ క్రిందట బండి రామ లక్ష్మీతో వివాహం జరిగింది, వీర్కి ఇద్దరు కుమారులు ఉన్నారు భార్య పై అనుమానం పెట్టుకున్న లక్ష్మణారావు తరుచు వేదించడం మొదలు పెట్టాడు ఈ సమయంలో నిన్న భర్త, భార్యలకు మద్య వివాదం చెలరేగడంతో ఆవేశంతో భార్యను హతమార్చి తిరిగి తను భార్య రామ లక్ష్మీ ఆత్మహత్య చేసుకుంది అని సిని ఫక్కీలో చిత్రికరించాడు విషయం తెలుసుకున్న దువ్వాడ పోలీస్లు అనుమానస్పధ మృతిగా కేసు నమోదు చేసి లక్ష్మణారావు ని విచారించగా... అసలు విషయం బట్టబయలు అయిందినింధితుడు లక్ష్మణారావు, కుటుంబ సభ్యుల పై ఐపిసి సెక్షన్ 302, 498 క్రింద కేసు నమోదు చేసారు పోలీస్లు.

## కరోనా పట్ల నిర్లక్ష్యం వద్దు సామాజిక దూరమే ముద్దు ప్రగడ విజయలక్ష్మి

విశాఖపట్నం (ప్రజాపాలన) : గాజువాక నియోజకవర్గం 87 వార్డు వైస్సార్సీపీ అభ్యర్థి ప్రగడ విజయలక్ష్మి కరోనా పట్ల అసలు అశ్రద్ద వద్దు అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి మరొక్కసారి ప్రజల్లో అవగాహన కల్పించాలనే నినాదంతో జీవీఎంసీ కమిసినర్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సిబ్బంది,వాలంటరీలు, ద్వాక్రా సంఘాల ఆర్.పీలు,వెల్ఫర్ సిబ్బంది ఆధ్వర్యంలో కరోనా పట్ల అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమనికి 87 వార్డు వైస్సార్సీపీ అభ్యర్థి ప్రగడ విజయలక్ష్మివైఫ్/ఆఫ్ వేణుబాబు విచ్చేసి ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కరోనా వ్యాప్తి లేదని అంత అయిపోయిందని భావనలో ప్రజలు ఉన్నారని దయచేసి ఎవరు కూడా అజాగ్రత్తగా ఉండకుండ ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి సామాజిక దూరం పాటించాలని ప్రపంచ దేశాల్లో మళ్లీ కరోనా విజృంబిస్తున్న తరుణంలో మన రాష్ట్ర ప్రభుత్వం ముందుస్తుగా ఆలోచించి ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా ర్యాలీ చెప్పటడం మంచి తరణమని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు ప్రగాడ వేణుబాబుఈరోజు87వ వార్డ్ సచివాలయం లో కరోనా మీద అవగాహనా సదస్సు నిర్వహించి ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైసీపీ కార్పొరేటర్ ప్రగడ విజయలక్ష్మి వైఫ్/ఆఫ్ వేణుబాబు, మద్దపు దామోదర్, చిత్రాడ రమణ, చిత్రాడ కనక సూర్య, దుగ్గపు దానప్పలు, బొడ్డ గోవింద్, గాలి ఆనంద్, ప్రగాడ శ్రీనివాస్, పిన్నింటి సంతోష్, ఇల్లపు రాము, బోండా గోవిందరాజులు పాల్గొన్నారు.

## గుడ్లూరులో " కరోన పై అవగాహన ర్యాలీ"




గుడ్లూరు (ప్రజాపాలన) : జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మండక కేంద్రమైన గుడ్లూరు గ్రామంలో బుధవారం మండల వైద్యాధికారి మారుతిరావు ఆధ్యర్యంలో ఎం. డి. ఓ. వెంకటేశ్వర్లు సమక్షంలో సచివాలయ సిబ్బంది, డ్వాక్రా సంఘాల నేతలుతో కూడిన బృందం గ్రామంలో తిరిగి కరోన పై అవగాహన పెంచుకోవాలని గ్రామస్తులను కోరడం జరిగింది. 'స్టే హెూమ్-స్టే సేఫ్'. అనే క్యాప్షన్ తో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మారుతి రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కు ధరించాలని ,శానిటైజర్లుతో చేతులను శుభ్రపరుసుకోవాలని,సామాజిక దూరం పాటించాలని కోరారు.స్వీయరక్షణలోభాగంగా జలుబు,దగ్గు,జ్వరం ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి కరోన నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కరోన నిర్ధారణ అయితే వైద్యుల పర్యవేక్షణలో వసతులు ఉన్న పేసేంట్లు హెూమ్ క్వారంటేన్ చేయాలని కోరారు. అంతే కాకుండా ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మారుతిరావు,ఎం. డి. ఓ. వెంకటేశ్వర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, ద్వాక్రా మహిళలు,ఆరోగ్యసిబ్బంది, పంచాయతీ సిబ్బంది గొప్పగా ర్యాలీలో పాల్గొన్నారు.

## 'పోర్టు నిర్మాణానికి' సహకరించండి : సబ్ కలెక్టర్



గుడ్లూరు (ప్రజాపాలన) : ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలంలోని సాలిపేట గ్రామంలో ఉన్న తుఫాను భవంతిలో బుధవారం సబ్ కలెక్టర్ భార్గవ్ రామ్ తేజ ఆధ్యర్యం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రావూరు, సాలిపేట, మొండిదిన్నెవారిపాలెం, ఆవులవారి పాలెం గ్రామపరిసరాలలో పోర్టు నిర్మాణానికి సంబంధించి 4వేల ఎకరాల భూమిని ప్రభుత్వ అధికారులు సేకరించే క్రమంలో గ్రామస్తుల నుంచి వస్తున్న వ్యతిరేకతలో భాగంగా నేడు సాలిపేట గ్రామంలో ప్రభుత్వ అధికారులు ప్రజలకు పలు హామీలు ఇచ్చారు. ఆయా గ్రామాలు పూర్తిగా పోర్టు పరిధిలోనికి పోవడం చేత గ్రామ ప్రజలు ఖాళీ చేయుటలో భాగంగా ఈ రోజు ప్రభుత్వ అధికారులు పలు హామీలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం, నివాసం కోల్పోయిన వారికి ప్రతినివాసం ఏర్పాటు, భూములకు సాధారణ రేటు కంటే అధిక మొత్తంలో ధరలు కేటాయింపు, వంటి అంశాలను ప్రజల ముందు ఉంచారు. గ్రామస్తులు అందరు ఏక నిర్ణయంతో గ్రామాలను ఖాళీ చేయాలని కోరడం జరిగింది. పుట్టిన గ్రామం పై మమకారంతో ఎటూ తేల్చుకోలేకపోతున్న ప్రజలు కొంత సమయం కావాలని కోరారు. దీనితో ఈ సమావేశం వచ్చే వారానికి వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా పోర్టు నిర్మాణాకమిటి అధికారులు, సబ్ కలెక్టర్ భార్గవ్ తేజ, రెవెన్యూ సిబ్బంది, గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం ఘనంగా నిర్వహణ



శ్రీకాకుళం (ప్రజాపాలన) : శ్రీకాకుళం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జరుగు ఈ కార్యక్రమానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం భారత్ చైనా సరిహద్దు లో రక్తం గడ్డ కట్టే విపరీతమైన చలిలో 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు విధులు నిర్వహిస్తున్నారు మన భూభాగాన్ని ఆక్రమించుకోవడానికి వచ్చినటువంటి చైనా సైన్యాన్ని చివరి రక్తపు బొట్టు చిందే వరకు పోరాడి చివరకు ప్రాణాలు వదిలారు ప్రాణాలు వదిలిన ఆ అమరవీరులకు జోహార్లు అర్పించడం కోసం అక్టోబర్ 21న అమరవీరుల సంస్కరణ దినంగా భారతప్రభుత్వం ప్రకటించిందిదేశ సరిహద్దుల్లో కంటికి కునుకు లేకుండా కాపాడే జవాన్లు ఉండబట్టే మనం ఇక్కడ హాయిగా ఉండగలుగుతున్నాంపోలీసులు త్యాగాలు ఈ దేశంలో ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలిఅంతర్గత భద్రత కాపాడే ప్రయత్నంలో తీవ్ర వాదుల చేతుల్లో కె ఎన్ వ్యాన్, ఉమేష్ చంద్ర ,పరదేశి నాయుడు వంటి ఐపీఎస్ అధికారులు ప్రాణాలు కోల్పోయారని ఆయన అన్నారుప్రజల ఆస్తులను ధన మాన ప్రాణాలను సంరక్షణలో పోలీసులతో వ్యవహారం మెత్తగా ఉండదని కొంచెం మెతకగా ఉంటుందని ఆయన అన్నారు. క్రమశిక్షణ పోలీసులతోపాటు ప్రతి పౌరుడు క్రమశిక్షణతో ఉండాలి అది లేనప్పుడు సమాజం చిందరవందరగా ఉంటుందని అన్నారు. కరోనా టైంలో పోలీస్ సేవలు మరువలేనివని అభినందనీయమని ఆయన కొనియాడారు.

## విజ్ఞానానికి, నాగరికతకు నాంది సరస్వతి దేవి

### ఏ.డి.సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ



విశాఖపట్నం (ప్రజాపాలన) : అగనంపూడి పునరవాస కాలిని దిబ్బపాలెం గ్రామంలో స్టేడియం కార్పొరేట్ పాఠశాల పంచమి మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి విగ్రహం నకు ముఖ్య అతిధిగా బలిరెడ్డి సత్యనారాయణ విచ్చేసి పూలమాల వేశారు. పూజ ఘనంగా జరిగింది. బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ చదువులతల్లి సరస్వతి దేవి దీవెనలతో చిన్నారులు విద్యతో పాటు ఉన్నత శిఖరాలును అందుకోవాలని అన్నారు. పాటశాల కరస్పాండెంట్ రంగారావు గారు మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్య క్రమశిక్షణతో విద్యార్థులను ఉన్నత విలువలతో తీర్చిదిద్దితామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అమ్మబడి పదకం అర్హులైన విద్యార్థులకు వర్తిస్తుందిని, కావున పరిసర ప్రాంతాల్లో వున్న విద్యార్థులను మా పాఠశాలలో చేర్చాలని కోరారు. అగనంపూడి సి డబ్ల్యు సి మాజీ కార్యదర్శి శీరంశెట్టి గోవిందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి నాయుకులు బలిరెడ్డి శ్రీను, విశాఖపట్నం జిల్లా రజక సంఘం అధ్యక్షుడు తోకాడ రాము, మహిళామండలి నాయకురాలు శ్రీమతి దాసరి జయలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్, నాగభూషణం మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి కార్పొరేషన్ డైరెక్టర్‌గా బోయినలక్ష్మి



విశాఖపట్నం (ప్రజాపాలన) : ఆంధ్ర రాష్ట్ర బిసి యాత కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన అండి బోయినలక్ష్మికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన 76 వార్డు వైఎస్సార్ సీపీ అభ్యర్థి దొడ్డి రమణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 139 బీసీ కులాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 56 కార్పొరేషన్లకు చైర్మన్లను మరియు 672 డైరెక్టర్లను నియమిస్తూ మొన్న ప్రకటన విడుదల చేసిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ 76 వార్డు వైఎస్సార్ సీపీ యువ నాయకులు అండిబోయిన సన్నీ ఆధ్వర్యంలో 76 వార్డు వైఎస్సార్ సీపీ అభ్యర్థి దొడ్డి రమణ విచ్చేసి బిసి యాత కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన అండి బోయిన లక్ష్మి (న్యాయవాది)కి ముఖ్య బీసీ నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అండి బోయిన లక్ష్మి మాట్లాడుతూ బీసీలకు సముచిత స్థానం కల్పిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అలాగే శాసనసభ్యుల తిప్పల నాగిరెడ్డి కి నియోజకవర్గ ప్రజలు తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలోఇళ్ల శివ,పితాని గురుమూర్తి, అండిబో యిన సోమేశ్వర రావు, మేడిశెట్టి శ్రీను బత్తిని శ్రీను, వడిసెల మధు, కుదిరి ప్రసాద్, రొయ్య రమణ, గెద్దాడ శంకర్రావు పట్నాల శ్రీనివాస్, కండిపల్లి శివతదితరులు పోలోగోన్నారు.

## విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు బోనస్ ప్రకటించాలి



విశాఖపట్నం (ప్రజాపాలన) : కోవిడ్ 19 లో విశిష్ట సేవలు అందించిన ఆర్ ఇ సి ఎస్ ఉద్యోగులకు బోనస్ ప్రకటించాలి ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, అగనంపూడి ఆర్ ఇ సి ఎస్ కార్యాలయంకు ప్రజా సంఘాలు వెళ్లి ఇటీవల ఎడతెరిపిలేని వర్షాలు వచ్చినప్పటికీ విద్యుత్కు ఎటువంటి అంతరాయం రాకుండా సేవలందించిన విద్యుత్ ఉద్యోగులను అభినందించారు. ఈ సందర్భంగా బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఏ పీ ఈ పీ డీ సీ ఎల్ నిధులతో కాలేజీ వెనుక ఏర్పాటుచేసిన విద్యుత్ సబ్ స్టేషన్ వల్ల అగనంపూడి లో చాలా వరకు విద్యుత్ కోతలు తగ్గాయి కోవిడ్-19 లాక్ డౌన్ సమయంలో ఆర్ ఈ సి ఎస్ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ విశిష్ట సేవలు అందించడంతో ప్రజలు ఇంటిపట్టున ఉండి లాక్ డౌన్ను విజయవంతం చేశారు. కావున ఉద్యోగులకు బోనస్ ప్రకటించాలని కోరారు, రాష్ట్రంలో అన్ని సహకార సంస్థలక పాలకవర్గాలను నామినేటెడ్ చేసినప్పటికీ ఆర్ఇసిఎస్ సంస్థ చైర్మన్ పాలకవర్గం నామినేటెడ్ చేయకపోవడం శోచనీయమని అధికార పార్టీ నాయకుల్లో వర్గ విభేదాలు విభేదాలు ఉండి పాలకవర్గాన్ని నామినేట్ చెయ్య య లేకపోతే ఎన్నికల జరిపించండి అని బలిరెడ్డఅన్నారు. అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్.బి కోటేశ్వరరావు. మాట్లాడుతూ లాక్ డౌన్ సందర్భంగా విద్యుత్ బిల్లు చెల్లించుటకు సమయాన్ని యాజమాన్య ఇవ్వడం జరిగిందని బకాయిలు చెల్లించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. విద్యుత్ వినియోగదారుల సహకారాలతో సంస్థ ప్రగతి పదంలొ నడుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ రొంగలి అప్పారావు. సబ్ ఇంజనీర్ వేగి జయ రాజు. విశాఖ జిల్లా లైన్స్ క్లబ్ చైర్ పర్సన్ కడిమి హనుమంతరావు. ఉక్కు ఫార్మాసిటీ నిర్వాసితుల నాయకులు కసిపల్లి శ్రీను వాసరావు, ఈగల కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి!

### సీనియర్ సివిల్ జడ్జి కే.కే.వి.బులి కృష్ణ



విశాఖపట్నం (ఎన్ ఏ డి కొత్త రోడ్) 20 అక్టోబర్ 2020 (ప్రజాపాలన) : విద్యార్థి దశలోనే ప్రతీ ఒక్కరు చట్టాలపై అవగాహనా పెంచుకోవాలని లోక్ అదాలత్ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.కే.వి.బులి కృష్ణ అన్నారు. న్యాయ సేవల సాధికార సంస్థ ఆధ్వర్యంలో నగరంలోగల రామకృష్ణా మరియు శ్రీ రామకృష్ణా పాఠశాలల విద్యార్థులతో ఆన్లైన్లో నిర్వహించిన ప్రత్యేక న్యాయ అవగాహన సదస్సులో అయన మాట్లాడారు. విద్యార్థులకు న్యాయమూర్తి, రాజ్యాంగం, ప్రాధమిక న్యాయశాస్త్రాలపై అవగాహనా కలిపించారు. న్యాయమూర్తితోపాటు లోక్ అదాలత్ సభ్యురాలు సీనియర్ న్యాయవాది బి.పద్మజారాణి విద్యార్థుల హక్కుల గురించి వివరించారు. వీరితోపాటు కన్స్యూమర్ కోర్ట్ న్యాయాయవాది యు .యెన్ రావు విద్యార్థులకు కన్స్యూమర్ కోర్ట్ విధి విధానాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణా మరియు శ్రీ రామకృష్ణా పాఠశాలల అధినేత శ్రీ ఎ. కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ జి.వి.రవీంద్రుడు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ.ఎం.శ్రీనివాస రావు మరియు సోషల్ స్టడీస్ టీచర్ శ్రీ.ఐ.థామస్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కరోన అవగాహన ర్యాలీలో పాల్గొన్న కె కె రాజు



విశాఖపట్నం (ప్రజాపాలన) : కరోన పై ప్రతీ ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించాలని మురళినగర్ బిర్లా జంక్షన్ నుండి ఎన్ జీ ఓ ఏస్ కాలనీ మసీదు జంక్షన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలింటర్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ కరోన తగ్గుముఖం పడుతున్న వేళ తగిన తీసుకోవాలని, కరోన అవగాహన కలిగి ఉండాలని నిర్లక్ష్యంగా వ్యవహరించి వద్దని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రెండోసారి కరోనా విజృంభించి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మాస్కు తప్పనిసరిగా ధరించాలని, శానిటైజర్ వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్-4 కమిషనర్ సింహాచలం ,స్పెషల్ ఆఫీసర్ వినయ్ కుమార్, ఈ ఈ రత్నాల రాజు, డిప్యూటీ ఏం అర్ ఓ శ్యామ్, ఏ ఈ గుప్త, వి అర్ ఓ సాహితి, 49, 50, 51 వార్డుల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు వావిలపల్లి ప్రసాద్, అల్లు శంకర రావు,రెయ్యి వెంకట రమణ, పి.సునీత, మాసిన లక్ష్మి, సీపాన రాము, శివాజి, దమయంతి, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా పట్ల నిర్లక్ష్యం వద్దు సామాజిక దూరమే ముద్దు

### మహమ్మద్ ఇమ్రాన్



విశాఖపట్నం (ప్రజాపాలన) : 66 వార్డు వైస్సార్సీపీ అభ్యర్థి మహ్మద్ ఇమ్రాన్ కరోనాపట్ల అసలు అశ్రద్ద వద్దు అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి మరొక్కసారి ప్రజల్లో అవగాహన కల్పించాలనే నినాదంతో జీవీఎంసీ కమిసినర్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, ద్వాక్రా సంఘాల ఆర్.పీలు, వెల్ఫర్ సిబ్బంది ఆధ్వర్యంలో కరోనా పట్ల అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమనికి 66 వార్డు వైస్సార్సీపీ అభ్యర్థి మహ్మద్ ఇమ్రాన్ విచ్చేసి ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కరోనా వ్యాప్తి లేదని అంత అయిపోయిందని భావనలో ప్రజలు ఉన్నారని దయచేసి ఎవరు కూడా అజాగ్రత్తగా ఉండకుండ ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి సామాజిక దూరం పాటించాలని ప్రపంచ దేశాల్లో మళ్లీ కరోనా విజృంబిస్తున్న తరుణంలో మన రాష్ట్ర ప్రభుత్వం ముందుస్తుగా ఆలోచించి ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా ర్యాలీ చెప్పటడం మంచి తరణమని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనరటీ సెక్రటరీ ఎస్ ఏం డి గౌస్ వార్డు అధ్యక్షుడు షౌకత్ అలీ, మహిళ నాయకులు ఏస్ కే ఆశ, లక్ష్మీ, సీనియర్ నాయకులు షఫీ, మోతి, సిఈఓ రాజేశ్వరి, ద్వాక్రా ఆర్.పిలు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, వార్డు నాయకులు, మహిళలు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్-19 నేపథ్యంలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి!

### షౌకత్ అలీ



విశాఖపట్నం (ప్రజాపాలన) : కోవిడ్-19 నేపథ్యంలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని అవగాహన ర్యాలిలో పాల్గొన్నా వార్డు అధ్యక్షుడు అభ్యర్థి షౌకత్ అలీ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్ మోహన్ రెడ్డి మరియు గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవ శ్రీ తిప్పల నాగిరెడ్డి గారి ఆదేశాల మేరకు కరోనా మహమ్మారి నియంత్రణ ప్రజలకు అవగాహన ర్యాలి 66వ వార్డు లో చేపట్టారు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని. వర్షాల కారణంగా కోవిడ్ నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైరస్ ముప్పు ఇంకా తొలగలేదు ఈ వైరస్ విషయంలో నిర్లక్ష్యం తగదు లాక్ డౌన్ ముగిసింది కాని ఇంకా ముప్పు తొలగిపోలేదని లిచిన్న పొరపాటు కుడా అత్యంత ప్రమాదకరంగా మారుతుందిలి కనుక ప్రతి ఒక్కరు ఇంటి నుండి బయటకు రాగానే మాస్కులను ధరించాలి,పరిశుభ్రతను పాటించాలి, నిబంధనలతో పండుగల సమయంలో జాగ్రత్తగా ఉండాలని షాపింగ్ మాల్స్ లో ప్రవేశించే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా మాస్కులను ధరిస్తేనే షాపింగ్ మాల్స్ యాజమాన్యం లోపలికి అనుమతి ఇవ్వాలికరోనా వ్యాప్తి చెందకుండా ప్రభుత్వ సూచనలను పాటిద్దాం మనమందరం కలిసి కరోనా వైరస్ పై విజయం సాధిద్దాం అని తెలియజేస్తూ అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 66వ వార్డు అధ్యక్షుడు అభ్యర్థి షౌకత్ అలీ, యు.సి.డి సెక్షన్ సిబ్బంది, డ్వాక్ర ఆర్.పీ.లు,వార్డు సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్ సిబ్బంది, జీ వి ఏం సి సిబ్బంది, వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పేరం రామకృష్ణారెడ్డి, మున్వర్, ఆరిఫ్ బాయ్, మదీనా బాబు, గౌస్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల రెడ్డి నగర్ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ

- జిల్లా కలెక్టర్, డాక్టర్. నారాయణ భరత్ గుప్తా
- నగర పాలక కమీషనర్. ఎస్ గిరీష ఐఏఎస్



తిరుపతి (ప్రజాపాలన) : రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయం మేరకు గ్రామ వార్డు సచివాలయాలు ప్రజలకు సేవలందించడంలో ముందుండాలని, సచివాలయ వ్యవస్థ ఏర్పాటు అర్హులకు ప్రజల సంక్షేమ పథకాలు సకాలంలో అందించడానికి, కావలసిన ధృవ పత్రాలు సకాలంలో మంజూరు వంటివి అలాగే పన్నుల సేకరణ ఆలస్యం లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై వుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.భరత్ గుప్తా అన్నారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక తిరుమలరెడ్డి నగర్ లోని 1,2,3 సచివాలయాలను నగర పాలక కమీషనర్ గిరీష తో పాటు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. సచివాలయం నోటీస్ బోర్డులో ప్రదర్శించిన అమ్మ ఒడి. వైయస్సార్ ఆరోగ్య శ్రీ, పెన్షన్ కానుక అర్హుల జాబితాలను జిల్లా కలెక్టర్ నగర పాలక కమీషనర్ పరిశీలించారు. ప్రజలకు సేవలు తెలిస్ విధంగా అందుబాటులో వుంచడంపై అభినందించి నోటీస్ బోర్డులపై దుమ్ము దూళి లేకుండా తరచూ శుభ్ర పరచాలని సూచించారు. సచివాలయం పరిశీలించిన జిల్లా కలెక్టర్, సిబ్బందిని తమ విధుల పురోగతిపై ప్రశ్నించారు. వెల్ఫేర్ అసిస్టెంట్ వివరిస్తూ 407 వై ఎస్ ఆర్ బీమా దరఖాస్తులు రాగా ఇంకా 25 మంది లబ్ధిదారులు బ్యాంక్ అక్కౌంట్ ఓపన్ చేయాల్సి వుందని, వాలంటీర్లకు సూచించానని తెలపాగా,ఆగ్రహించిన కలెక్టర్ మీకు బాధ్యత లేదా బుధవారం ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్. పెన్షన్ పథకం ప్రారంభించారు,నేటి నుండి అమలు లోకి వచ్చింది,ఎవరికీ ఏమీ జరగకూడదనే కోరుకుంటున్న ఏదైనా ప్రమాదం జరిగితే అర్హులయి వుండి బీమా కోల్పోతారు ఆలసత్వం వీడాలని అన్నారు. ఇక సచివాలయంలో ఈ నెలలో ప్రజల నుండి 8 దరఖాస్తులు వచ్చినట్లు గుర్తించి ఇంత మంది సిబ్బంది వుండి ప్రజలు ఎందుకు దరఖాస్తులు సచివాలయాల్లో ఇవ్వడం లేదు,వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత మీది, మీపరిధిలోని మీ సేవలో పోల్చితే కనీసం మీరు 50 శాతం వచ్చేచేలా చూడాలని,తరచూ పెరిగేలా వుండాలని అన్నారు. ఈ సచివాలయం క్రింద పన్నులు రూ. 2 కోట్లు డిమాండు వుంది కలెక్షన్ తక్కుయవ వుంది, ఆలస్యం అవుతుంది అవగాహన కల్పిస్తే వచ్చి కడతారని సూచించారు. రైస్ కార్డుల మంజూరు లో కూడా ఈ సేవ నుండే దరఖాస్తులు ఎక్కువ వచ్చాయి అన్నారు. అనంతరం సచివాలయ సిబ్బందితో సమావేశమై సచివాలయ ఏర్పాటు వుద్దేశ్యం ,మీ జాబ్ చార్టు, మీ టార్గెట్ పై దృష్టి పెట్టి పనిచేయాలని సూచించారు. చేయవలసిన పనిలో అలసత్వం,సరైన జవాబు ఇవ్వని వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాస పణికుమార్, మహిళా పోలీస్ కల్పన లను నాలుగు రోజుల పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హాజరు అయి శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ పర్యటనలో నగరపాలక అదనపు కమీషనర్ హరిత, ఆర్.ఐ. మధు సూదన్, తిరుమల రెడ్డి నగర్ 1,2,3 సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలన చేతకాక ప్రభుత్వం వైఫల్యం చెందింది-ఎమ్మెల్యే గద్దె




విజయవాడ (ప్రజాపాలన) : రాష్ట్రాన్ని పాలించడం చేతకాక జగన్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని, జగన్ పై అనేక ఆశలు పెట్టుకుని ఓటు వేసిన ప్రజలు, జగన్ నిజస్వరూపాన్ని అర్థం చేసుకున్నారని శాసనసభ్యులు గద్దె రామమోహన్ పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం బుధవారంనాడు శాసనసభ్యులు గద్దె రామమోహన్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని , ఇసుక ధరలు, నిత్యావసరాల ధరలు, పెట్రోలు, డీజిల్, విద్యుత్, ఆర్టీసి ధరలు పెద్ద ఎత్తున పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచిందని అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో పావలా ఇచ్చి రూపాయి వసూలు చేసే దిశగా ప్రభుత్వం నడుస్తోందని, ప్రజలు వాస్తవాలు అర్థం చేసుకున్నారని, పార్టీ శ్రేణులు డివిజన్లలో ప్రజలను చైతన్య పరచి, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తెలియజేయాలన్నారు భూపేష్ గుప్తా నగర్, తారకరామానగర్, రణదీవెనగర్ కరకట్ట వాసులు వరద ఇబ్బందులు తొలగించే నిమిత్తం ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రతి డివిజన్లో బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని, ఓటరు నమోదు కార్యక్రమం చేయాలని, డివిజన్లలో ఎక్కడైనా పోలింగ్ స్టేషన్లు దూరంగా ఉండి ఇబ్బందిగా ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు. డివిజన్లలో పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై ఎప్పటికప్పుడు వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని గద్దె కోరారు. రు.15వేలు ఆర్థిక సహాయం స్వయం ఉపాధి నిమిత్తం 5 వ డివిజన్ కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్.అనీఫ్ కు సైకిల్ షాపు నిర్వహణ కోసం గద్దె రామమోహన్ తన స్వంత నిధుల నుంచి రు.15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సమావేశంలో రహీం అఫ్సర్, జాస్తి సాంబశివరావు, చెన్నుపాటి గాంధీ, చెన్నుపాటి ఉషారాణి, దేవినేని అపర్ణ, రత్నం రమేష్, షేక్ ఫిరోజ్, పేరేపి ఈశ్వర్, అమిర్నేని కరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బిసి కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటుకు అభినందనీయం

- మిగిలిన కులాల మాటేమిటి?
- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన




విజయవాడ (ప్రజాపాలన) : ప్రస్తుత ప్రభుత్వం బిసి కులాలకు సంబంధించి 56 కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని, మిగతా కులాల వారు తమ పరిస్థితి ఏమిటని..తమకు ఇచ్చిన మాటేమిటని..తనను నిలదీస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు అన్నారు. నగరంలోని ఓ హెటల్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో బిసిలకు వృత్తుల రీత్యా కొన్ని కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని ప్రస్తుత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం కులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటుచేసి దీనికి గల కారణాలు చెప్పలేదన్నారు. కులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటుచేస్తే బిసి కులాలు ప్రస్తుతం 140 ఉన్నాయని, మరి 56 కులాల కార్పొరేషన్లు మాత్రమే ఏర్పాటుచేశారని మిగిలిన కులాల సంగతి ఏమిటని ప్రశ్నించారు. కొన్ని కార్పొరేషన్లు ప్రకటించినా ఏ కార్పొరేషన్‌కు ఎంత స్థాయిలో నిధులను సమకూరుస్తున్నారో చెప్పలేదని తెలిపారు. కులాల కార్పొరేషన్ ఏర్పాటుచేశామనే సాకుతో బిసి సబ్ ప్లాన్, బిసి కార్పొరేషన్ నిధుల్లో కోత పెట్టకూడదన్నారు. బిసి సబ్ ప్లాన్ కు రు . 30 వేల కోట్లు బడ్జెట్ లోనే కేటాయించాలన్నారు. ప్రభుత్వ ఫైనాన్స్ కార్పొరేషన్లు, బ్యాంకు, వ్యాపార వర్గాలకు, రైతులకు అందచేసే ఋణాల మొత్తంలో 50 శాతం బిసి వ్యాపార వర్గాలకు, బిసి రైతు కౌలు రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. అధిక జనభా కలిగిన కార్పొరేషన్ కు 2 వేల కోట్లు, కొంచం తక్కువ ఉన్న కొర్పొరేషన్ కు 1000 కోట్లు, ఇంకా తక్కువ జనభా గల కార్పొరేషన్ కు 500 కోట్లు సమకూర్చాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో బిసి సంక్షేమ సంఘం సభ్యులు కుమ్మర క్రాంతికుమార్, ఎం.కనకారావు, నాగలింగం, శ్రీనివాసరావు, మహీధర్, మేకా వెంకటేశ్వరరావు, గోకర్ణేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, పి.రాంబాబు, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సులు నడపకపోవడం తెలుగు రాష్ట్రాల సిఎంల నిర్లక్ష్యానికి పరాకాష్ట : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శ

విజయవాడ (ప్రజాపాలన) : వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఆర్టీసీ బస్సులు కూడా నడపకపోవటం ఇరు తెలుగు రాష్ట్రాల సీఎంల నిర్లక్ష్యానికి పరాకాష్ట కాదా? అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. ఈ మేరకు కె.రామకృష్ణ నేడొక ప్రకటన విడుదల చేశారు. కరోనా లాక్‌డౌన్ ప్రారంభం నుండి ఇప్పటివరకు ఏపీ, తెలంగాణాల మధ్య దాదాపు 1300 ఆర్‌టిసి సర్వీసులు నిలిపివేయబడ్డాయి. అన్‌లాక్ ప్రక్రియలు జరుగుతున్నప్పటికీ తెలంగాణా, ఆంధ్రాల మధ్య ఆర్‌టిసి సర్వీసులు పునరుద్ధరించలేదు. అధికారులు 6 దఫాలు చర్చలు జరిపినప్పటికీ ఫలితం శూన్యం. రైళ్లు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో తెలంగాణ, ఏపీల మధ్య రాకపోకలకై ఆర్టీసీ బస్సులే ఆధారం. హైదరాబాద్ వెళ్లాలంటే ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే అదనుగా ప్రైవేట్ ట్రావెల్స్ ఇబ్బడిముబ్బడిగా చార్జీలు పెంచి వసూలు చేస్తున్నాయి. ఫలితంగా పండుగల సందర్భంగా తెలంగాణలోని పలు ప్రాంతాలనుంచి ఏపీలోని స్వస్థలాలకు రావాలనుకున్న వారికి నిరాశ ఎదురవుతున్నది. అసలే వరదలతో ప్రజలు అల్లాడుతుంటే ఆర్‌టిసి బస్సులు నడపకుండా ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి, తెలంగాణా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావులు నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పండుగ సీజన్ ప్రారంభమైన దృష్ట్యా ఏపీ, తెలంగాణ మధ్య ఈ దసరా పండుగ నుంచైనా ఆర్టీసీ బస్సులు నడిపేందుకు ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తక్షణమే చొరవ తీసుకోవాలని కోరుతున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణ త్యాగం చేసిన అమర వీరుల త్యాగాలు మరువలేనివి : జిల్లా కలెక్టర్ జి వీరపాండియన్



కర్నూలు (ప్రజాపాలన) : విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరులను స్మరించుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సేవలు, త్యాగాలు, ఎనలేనివని జిల్లా కలెక్టర్ జి.వీరపాండియన్ అన్నారు. బుధవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పేండ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జి . వీరపాండియన్, కర్నూలు జిల్లా జడ్జి డాక్టర్ వి.రాధాకృష్ణ కృపా సాగర్, కర్నూలు రేంజ్ ఏ వెంకట్రామిరెడ్డి, జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ డి.కె బాలాజీ, అడిషనల్ ఎస్పీ గౌతమి శాలి, ట్రైనీ ఐపీఎస్ కొమ్మి ప్రతాప్ శివ కిశోర్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్, మధుసూధన్ రావు, ఉన్నతాధికారులు స్మృతి పరేడ్‌కు హాజరై పోలీసులు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ బి వీరపాండియన్ మాట్లాడుతూ పోలీసులు చేస్తున్న త్యాగాలు, సేవలు ఎప్పటికీ మరిచి పోలేమన్నారు. ప్రాణాలు పోతున్నా ఉద్యోగ ధర్మం చేస్తూ ముందుకు పోవడం గర్వకారణమన్నారు. ప్రతి శాఖ విజయానికి పోలీసులు చాలా అవసరమన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా శాంతియుత వాతావరణంలో జీవిస్తున్నారంటే పోలీసులే కారణమన్నారు. అమరులైన ప్రతి ఒక్కరిని స్మరించుకోవాలని, త్యాగాలు చేసిన అమరులకు జోహార్లు అర్పిస్తున్నామన్నారు. జిల్లా జడ్జి డాక్టర్ వి.రాధాకృష్ణ కృపా సాగర్ మాట్లాడుతూ ఎల్లవేళల మన కోసం పని చేసేది పోలీస్ శాఖ మాత్రమే అని కొనియాడారు. మనకు ఎలాంటి ఆపద కలిగినా పోలీసులు ఆపదల నుండి కాపాడుతారన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, విధుల నిర్వహణలో తమ జీవితాలను పణంగా పెట్టి సమాజ మేలుకు ప్రాణత్యాగం చేసిన పోలీసుల త్యాగం ఉన్నతమైందన్నారు. సమాజంలో జరిగే ప్రతి అభివృద్ధి వెనుక పోలీసుశాఖ ఉంటుందన్నారు. కర్నూలు రేంజ్ డిఐజి వి. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసులు దేశానికి , సమాజానికి చేసిన సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ జోహార్లు అర్పిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ ఫక్కీరప్ప మాట్లాడుతూ ప్రజా రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగనిరతిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నామన్నారు. ఒకరి కోసం చేసే త్యాగం ఉన్నతమైనదైతే ప్రజారక్షణ కోసం త్యాగం మహోన్నతమైనదన్నారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి నియంత్రణలో కర్నూలు జిల్లాలో విధి నిర్వహణలో పోలీసులు 11 మంది వీర యోధులుగా మృతి చెందారన్నారు. అలాగే 698 మంది కరోనా బారిన పడినట్లు చెప్పారు. వారి వివరాలను ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ బాష చదివి వినిపించారు. వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ 2 నిమిషాలు మౌనం పాటించారు . కరోనాతో మృతి చెందిన వారిలో జిల్లా వ్యాప్తంగా ఎఎస్సైలు పిసిఆర్ కర్నూలులో ఎస్.ఎం బాష ఎన్ రాచర్లలో బి.హరినాద్ సింగ్, కర్నూలు ట్రాఫిక్ లో డి.నాగరాజు, మద్దికెరలో ఎం.క్రిష్ణయ్యా హెడ్ కానిస్టేబుళ్ళు నంద్యాల 3 టౌన్ ఎం.బి పుల్లారెడ్డి, కర్నూలు 4 వ టౌన్ ఎస్.ఎ మాలిక్ బాష, మద్దికెరలో బి. శ్రీరాములు, కానిస్టేబుళ్ళు నందవరం స్టేషన్లో పి.సిహెచ్ మద్దిలేటి, గడివేములలో వి.శివశంకర్ రెడ్డి, ముచ్చుమర్రిలో పి.శేష్ రెడ్డి, ఎమ్మిగనూరు చెందిన హెరీంగార్డు బి.రంగన్నలు ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కరోనా బారిన పడిన వారికి ప్లాస్మా దానం చేసిన కానిస్టేబుళ్ళు కె. వరమేశ్వరుడు, జి.రాజేంద్ర రెడ్డి, బి. దేవనాయుడు, హెూంగార్డులు ఎన్.ప్రదీప్. పి. ఆనంద్, జి. బాలక్రిష్ణలను దుశ్శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా 264 మంది పోలీసులు వీరమరణం పొందారన్నారు. ప్రజాశ్రేయస్సు, శాంతి భద్రతలే లక్ష్యంగా ముందుకు చేరుతున్నామన్నారు . ఆ వీడులను ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు. తల్లులోని ఆడవీడులును అండగా ఉంటూ అనేక రకాలుగా వారిని ఆదుకుంటామన్నారు. అనంతరం జిల్లాలో అమరులైన పోలీస్ వారి కుటుంబాలకు సంబంధించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ రాధాక్రిష్ణ , డిఎస్పీలు వెంకటాద్రి, వెంకట్రామయ్యా యుగంధర్ బాబు, వెంకట్రాష్ , చిదానందరెడ్డి, పోతురాజు, మహబూబ్ భాషా, రమణ, రవీంద్రా రెడ్డి, ఇలియాజ్ భాషా, హెూంగార్డు కమాండెంట్ రామ్మోహన్, ట్రైనీ డిఎస్పీ జయరాం ప్రసాద్, ఎమ్ సురేష్ బాబు, పోలీసు వేల్ఫేర్ డాక్టర్ స్రవంతి , సిఐలు మహేశ్వరరెడ్డి , ఓబులేషు, ఆర్.ఐలు వి.యన్ రమణ, సుధాకర్, సురేంద్రా రెడ్డి, వెంకటేశ్వర్లు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పోలీసు, రెవిన్యూ సిబ్బంది, పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.

## పోలీస్ సేవలు గుర్తించాలి : శ్రీనాధ్ రెడ్డి, కర్నూలు రూరల్ సిఐ



కర్నూలు (ప్రజాపాలన) : సమస్యల పరిష్కారం పట్ల పోలీసులు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కర్నూలు రూరల్ సిఐ శ్రీనాధ్ రెడ్డి తెలిపారు. బుధవారం కల్లూరు మండల , ఉలిందకొండ పోలీస్ స్టేషన్ లో ఎస్సై శరత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమానికి కర్నూలు సిఐ శ్రీనాధ్ రెడ్డి హాజరై మాట్లాడారు. సమాజంలో ప్రతి పౌరుడికి పోలీసు సేవలు అవసరం అన్నారు. శాంతి పరిరక్షణ కోసం కుటుంబాలు సైతం పక్కనెట్టి విధి నిర్వహణలో పోలీసుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ ప్రతిష్టతే మా ప్రథమ లక్ష్యం

- నేషనల్ ఉమేన్స్ పార్టీలో చేరిన యువత మనోభావాలు
- పార్టీ ప్రతిష్టత కు సహకరిస్తామన్న నేషనల్ ఉమేన్స్ పార్టీ



కర్నూలు (ప్రజాపాలన) : పరువు ప్రతిష్ట లకే ప్రధన్యమీస్తూదాని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. శ్వేతా శెట్టి వారు తెలిపారు. బుధవారం వారు వీడియో కనఫ్రహ్మెన్స్ ద్వారా మాట్లాడిరు. మా పార్టీ పేరులో మహిళా అని ఉన్నా, పార్టీ లక్ష్యం సమాజ శ్రేయస్ అని వరన్నారు. ప్రస్తుతం చట్ట సభలో మహిళలకు 14/ రిజర్వేషన్ ఉందని, అదే 50/వుంటే ఆడవారికి అన్యాయం జరగదని వారన్నారు అనంతరం కర్నూలు జిల్లా అధ్యక్షురాలు ఎస్.హసీనా బేగం మాట్లాడుతు విద్యార్థి, యువత సరైన దిశా నిర్దేశంలో పని చేసినప్పుడే సమాజంలో స్త్రీ కీ సరైన గౌరవం దక్కినట్టేనివరన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యార్థి, యువ జన సంఘం ములు బాడీనీ వారు ఏకగ్రీవంగ ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకురాలు నూతనంగా చేరిన వారికి దిశా నిర్దేశం చేసినారు. అనంతరం ఎన్నికైన వారు మాట్లాడుతూ మహిళా హక్కులకు భంగం కలగకుండా సమాజ శ్రేయస్సు కు కృషి చేస్తామని వరన్నారు. ఈసందర్భంగా ఎక్రగ్రీయంగా ఎన్నికయినా విద్యార్థి, యువజన సంఘం కర్నూల్ జిల్లా అధ్యక్షుడు యస్. షాకీర్, వైస్ ప్రెసిడెంట్ ఎ.రాఘవేంద్ర, యూత్ జిల్లా అధ్యక్షుడు యస్. ఇంతియాజ్ మరియు 50మంది యువకులకు పార్టీ వ్యవస్థాపకురాలు డా. శ్వేతా శెట్టి గారు మరియు కర్నూలు జిల్లా అధ్యక్షురాలు ఎస్. హసీనా బేగం అభినందనాలు తెలియజేశారు.

## రెండో సారి మొబైల్ కంటైనర్ దోపిడీ డ్రైవర్, క్లినర్ పై దాడి

- 15 కోట్లు విలువచేసే 1440 ఫోన్లు దోపిడీ..
- కుప్పం సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల హల్చల్...




కుప్పం (ప్రజాపాలన) : కుప్పం నియోజకవర్గం మూడు రాష్ట్రాల కూడలి కావడంతో పక్క రాష్ట్రాల్లో జరుగుతున్న నేరాలకు కుప్పం ప్రాంతం కేంద్ర నేరస్తుల వాహక నిలయంగా మారుతుంది, దింతో మూడు రాష్ట్రాల పోలీసులు కుప్పం సరిహద్దు ప్రాంతాల్లో హల్ చల్ చెందుతున్నారు. కుప్పం నియోజకవర్గానికి ఏడు కిలోమీటర్ల వ్యాసార్ధ పరిధిలో మూడు రాష్ట్రాల సరిహద్దులు ఉన్నాయ్, ఈ క్రమంలో నేడు ముంబై నుంచి చెన్నై వెళ్తున్న 1440 మొబైల్లతో సుమారుగా 15 కోట్లు విలువ చేసే కంటైనర్ తమిళనాడు రాష్ట్రం హెూసూరు మీదుగా ముంబై నుంచి చెన్నయ్ వెళ్తుండగా మేలుమలై అనే గ్రామ పరిధిలో దోపిడీకి గురైందని కంటైనర్ లారీ డ్రైవర్‌ను, క్లినర్ ను చితకబాది మొత్తం 15 కోట్లు విలువచేసే సెల్ ఫోన్ సంపదను దోపిడీ చేసారని బాధితులు క్రిష్ణగిరి పోలీసులకు పిర్యాదు చేశారు.అయితే చిత్తూరు జిల్లాలో గతంలో ఇదే తరహా సెల్ ఫోన్ కంటైనర్ దోపిడీకి గురి కావటం, నిందితుల్ని చాకచక్యంగా పట్టుకొని మిడియా ముందు నిలపెట్టడం జరిగింది.తమిళనాడు పరిధిలో నేరం జరిగింది కాబట్టి తమిళ పోలీసులు గతంలో జరిగిన చిత్తూరు జిల్లా ఘటనలో మన పోలీస్ వ్యవస్థ నిర్వహించిన కేసు ఛేదించే చాతుర్యాన్ని ధైర్యాన్ని నిర్వహిస్తారో లేదా వారి క్రమంలో విచారణ ప్రక్రియ చేపడతారో వేచి చూడాల్సి ఉందని కుప్పం వాసులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.అయితే మన జిల్లా పోలీసులు అంతరాష్ట్ర ఈ విధమైన దోపిడీ ముఠాలను అలవోకగా ప్రాణాలకు తెగిస్తూ ఛేదించి ఆంధ్రరాష్ట్ర పోలీస్ వ్యవస్థకు తలమాయకంగా నిలిచారు.అయితే నేడు జరిగిన ఈ సంఘటన తమిళనాడు రాష్ట్ర పరిదిలో జరగడంతో తమిళ పోలీసులు ఎంతవరకు స్పందించి ఈ కేసును ఛేదిస్తారో వేచి చూడాల్సిఉందని కుప్పం ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు

## పోర్ట్ ట్రస్ట్ డిప్యూటీ కన్జర్వేటర్‌గా కెప్టెన్ టి. శ్రీనివాస్



విశాఖపట్నం 21 అక్టోబర్ 2020 (ప్రజాపాలన) : విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ డిప్యూటీ కన్జర్వేటర్‌గా కెప్టెన్ టి. శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. అతను ఇంతకు ముందు హార్బర్ మాస్టర్ మరియు దీన్‌దయాల్ పోర్ట్ ట్రస్ట్ యొక్క డిప్యూటీ కన్జర్వేటర్‌గా పనిచేసారు. అతను ప్రముఖ శిక్షణా షిప్ రాజేంద్ర మరియు ఆపరేషన్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఏ పూర్వ విద్యార్థి. ఆయిల్ ట్యాంకర్ ఎం టి . జెనెసా పై ప్రధాన మంటలను ఆర్పడంలో పాత్ర పోషించినందుకు 2018 లో సముద్ర పర్యావరణ పరిరక్షణకు జాతీయ అవార్డును అందుకున్నారు.

## కొన్ని కులాల సంగతి ఏంటి

### బీసీల హక్కుల పోరాట అధ్యక్షులు బోడెం రాజశేఖర్

మదనపల్లి (ప్రజాపాలన) : గతంలో బి.సి.ల కులవృత్తుల రీత్యా కొన్ని కార్పోరేషన్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుత వై ఎస్ ఆర్ సి పి.ప్రభుత్వం కులాల వారీగా 56 కార్పోరేషన్లు చేసింది.ఈ మార్పులకు కారణం ప్రభుత్వం చెప్పలేదు కానీ బి.సి. సంఘాలు, కుల సంఘాలు పరిశీలించుకోవాల్సి బి.సి. హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బోడెం రాజశేఖర్ ఉంటుంది. ఏమైనా తక్షణ డిమాండ్లుగా బి.సి.లు ప్రతిపాదిస్తున్నది. బి.సి. కులాలు దాదాపు 140 ఉన్నప్పటికీ 56 క కార్పోరేషన్లు మాత్రమే ఏర్పాటు చేశారు. కొన్ని కులాల వారి సంగతి ఏమిటి. కులాలు కార్పోరేషన్లు ప్రకటించారు కాని ఏ కార్పోరేషన్ కి ఎంత నిధి సమకూరుస్తారో చెప్పలేదు. గతంలో ఒక కులం కార్పోరేషన్ కి ఏడాదికి 2 వేల కోట్ల నిధులు సమకూర్చారు. అదే ప్రతిపాదికన మేజర్ కులాల అధిక సంఖ్య కులాల కార్పొరేషన్కు 2 వేల కోట్ల నిధులు సమకూర్చాలి. మీడియం సంఖ్య గల కులాల కార్పోరేషన్లకి కనీసం వెయ్యి కోట్ల నిధి సమకూర్చాలి. 3 వ స్థానములో జన సంఖ్యా కలిగిన కులాల కార్పోరేషనలకి కనీసం 500 కోట్ల రూపాయల నిధి సమకూర్చాలి. 3. కులాల కార్పోరేషన్లను ఏర్పాటుచేశామనే సాకుతో సబ్ ప్లాన్ బి.సి. కార్పోరేషన్ నిధులలో కొత పెట్టకూడదు. 4. బి.సి. సబ్ ప్లాన్ లకు రు. ముప్పై వేల కోట్ల బడ్జెట్ కేటాఇంచాలి. 5. రాష్ట్ర బడ్జెట్ 1.50 లక్షల కోట్లు ఉన్నందున ప్రభుత్వ యంత్రాంగ నిర్వాహనకి అవసరమైన కర్చులు పోను సంక్షేమ పథకాల నిమిత్తమై కేటాయించే బడ్జెట్ ప్రతిపాదనలో జనాబాలో 50 శాతం పైబడిన బి.సి. లకి 50 శాతం కేటాఇంపులు జరగాలి. 6. ప్రభుత్వ ఫైనాన్సు కార్పోరేషన్లు, బ్యాంకులు, వ్యాపార వర్గాలకు, రైతులకు అందజేసే రుణాల మొత్తములో 50 శాతం బి.సి. రైతు, మరియు కౌలు రైతులకు చెందాలని ఆయన కోరారు.

## వైఎస్ఆర్ బీమాతో.. పేద కుటుంబాలకు ధీమా !




కడప, అక్టోబర్ 21 (ప్రజాపాలన) : "వైఎస్ఆర్ భీమా" పథకం పేద ప్రజల కుటుంబాలకు కొండంత అండనిస్తోందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి మంత్రులు, సంబందిత ముఖ్య కార్యదర్శులతో కలిసి.. "వైఎస్సార్ భీమా" పథకాన్ని వీడియో కాన్ఫరెన్సు ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ సి.హరికిరణ్ తో పాటు జాయింట్ కలెక్టర్ (సంక్షేమం, ఆసరా) ధర్మ చంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కుటుంబంలో సంపాదించే వ్యక్తిని కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేద కుటుంబాలకు కొండంత అండనివ్వడమే "వైఎస్ఆర్ భీమా" ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న భీమా సాయం ఇప్పుడు లేనప్పటికీ.. మానవతా దృక్పథంతో దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి ఖర్చును భరిస్తోందన్నారు. "వైఎస్ఆర్ భీమా" పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఏటా రూ.510 కోట్ల ఖర్చుతో.. బియ్యం కార్డు అర్హత ఉన్న 1.41 కోట్ల కుటుంబాలకు ఉచిత భీమా రక్షణ కల్పించడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ సి.హరికిరణ్ వైఎస్ఆర్ భీమా లబ్దిదారులకు పథకానికి సంబంధించిన పోస్టర్లను, కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్ భీమా పథకం కోసం జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రైస్ కార్డులు ఉన్న 6,16,913 మంది దరఖాస్తు చేసుకోగా... ఇప్పటివరకు 6,14,087 దరఖాస్తులను పరిశీలించడం జరిగిందన్నారు. రైస్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబం ఈ పథకం ద్వారా లబ్ది పొందవచ్చున్నారు. ఇంకనూ ఎవరైనా.. వైఎస్ఆర్ భీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోని వారుంటే.. సంబందిత వార్డు లేదా గ్రామ వాలంటీర్లను సంప్రదించాలన్నారు. కొత్త రైస్ కార్డు లేని వారు.. తమ పాత రేషన్ కార్డు చూపించి కొత్త రైస్ కార్డును సచివాలయాల్లో పొందవచ్చన్నారు. ఇప్పటికే "వైఎస్ఆర్ భీమా" లబ్ది కోసం దరఖాస్తు చేసుకున్నవారికి బ్యాంకు అకౌంటు అనుసంధానం, అకౌంటు లేకపోవడం వంటి సమస్యలు ఉంటే.. సంబందిత సచివాలయ సిబ్బందికి సమాచారం ఇచ్చి సరిచూసుకోవాలన్నారు. భీమా నమోదు, క్లయిమ్ చెల్లింపుల్లో.. ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ : 155214 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు.

### లబ్ధిదారుల అభిప్రాయాలు:

### సీఎం అండతో ధైర్యంగా ముందుకుసాగుతున్నాం...

మా కుటుంబం మొత్తం.. సీఎం అండతో ముందుకు సాగుతున్నాం. మా కుటుంబం, మా బందువులందరూ.. జగనన్న సంక్షేమ పథకాల నీడన చల్లగా ఉన్నాం. పేదల క్షేమం కోరే పెద్ద మనసున్న నాయకులు.. మా ముఖ్యమంత్రి. మా అందరి ఆశీస్సులతో ఆయన వందేళ్లు పాటు చల్లగా ఉండాలి. పేదలకు ప్రభుత్వం ఇస్తున్న భీమా.. మాలాంటి వారికి ఎంతో ధైర్యాన్నిస్తోంది.

– శ్రీ రామలింగ చౌడేశ్వరి ఎస్.హెచ్.జి., కడప.

ఈ కార్యక్రమంలో స్థానిక విసి హాలు నుండి డిఆర్డీఏ పిడి మురళీమనోహర్, మెప్మా పిడి రామ్మోహన్ రెడ్డి, కార్మిక భీమా సహాయ సంచాలకులు ఇంచార్జి సంచాలకులు బి.శ్రీకాంత్ నాయక్, శ్రీనివాసులు, రూపేష్, మురళి సంబందిత శాఖల అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కుర్ర హీరోయిన్ నిరీక్షణ ఎవరికోసమో



ఈషా రెబ్బ ..పక్కాగా తెలుగమ్మాయి. హైదరాబాద్ ఇండస్ట్రీలో చాలా మంది తెలుగమ్మాయిల్ని ప్రోత్సహించాలి అని ఎంత మైకుల ముందు చెప్పినా ప్రాక్టికల్ గా వచ్చేసరికి ముంబై ఫ్లైట్ ఎక్కేస్తున్నారు. అక్కడి నుంచి బాలీవుడ్ భామల్ని దిగమతి చేసేస్తున్నారు. ఇక మల్లూ భామల దండయాత్ర గురించి అయితే చెప్పాల్సిన పనే లేదు. దాని వల్ల ఎంతో టాలెంట్ వున్న తెలుగమ్మాయిలు అవకాశాలు లేక నిరాశగానే ఎదురుచూడాల్సిన పరిస్థితి. ఈషా రెబ్బ కూడా ఇందుకు మినహాయింపేమీ కాదు. మడికట్టుకు కూచుంటే అవకాశాలు రావని పసిగట్టుకు కూచున్న ఇషా.. ఇటీవల మారింది కానీ.. ఇంతకుముందు తాను కూడా అలాంటి బ్యాక్ లాగ్ సన్నివేశం ఎదుర్కొంది. తెలుగమ్మాయి కావడంతో ఎంత టాలెంట్ వున్నా.. గ్లామర్ ప్రదర్శనకు సిద్ధమనే సంకేతాల్ని అందించినా ఆమెకు సరైన అవకాశాలు దక్కలేదు. ఎన్టీఆర్ నటించిన అరవింద సమేతలో అవకాశం లభించినా అది పేరుకు మాత్రమే పరిమితం కావడంతో పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. దీంతో తనకు లిఫ్ట్ ఇచ్చే అవకాశం కోసం నిరీక్షిస్తోంది. ప్రస్తుతం ఈషా రెబ్బా నెట్ ఫ్లిక్స్ కోసం లస్ట్ స్టోరీస్ తెలుగు వెర్షన్‌లో నటించింది. ఇందులో గ్లామర్ ఎలివేషన్ తో పాటు హాట్ సీన్లలో రెచ్చిపోయిందట. దీంతో ఆమె కెరీర్ కొత్త మలుపు తిరగడం ఖాయం అంటున్నారు. దీనితో పాటు అఖిల్ నటిస్తున్న మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రంలో నటిస్తోంది. తెలుగులో ఈషా చేతిలో వున్న ఒకే ఒక్క క్రేజీ మూవీ ఇది. పలువురు మేకర్స్ తో మంతనాలు సాగించినా ఇంకా అధికారికంగా ప్రకటించలేదు.

# తపించుటలో కింగ్ మామని మించిన కోడలు



అక్కినేని వారి కోడలు.. స్టార్ హీరోయిన్ సమంత తాజాగా ఫ్యాషన్ బ్రాండ్‌ని ప్రారంభించిన విషయం తెలిసిందే. సాకీ పేరుతో సొంతంగా కాస్ట్యూమ్స్ బ్రాండ్‌ని స్టార్ట్ చేసింది. బాలీవుడ్‌లో ఇప్పటికే చాలా మంది క్రేజీ హీరోయిన్‌లు.. హీరోలు క్రేజీగా సొంత బ్రాండ్‌లని స్టార్ట్ చేసి సరి కొత్త బిజినెస్‌కి వెల్కమ్ చెప్పిన విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్ అనుష్క శర్మ... సోనమ్ కపూర్ అండ్ సిస్టర్స్ కూడా ఓన్ బ్రాండ్‌ని మొదలుపెట్టి ఎంటర్ ప్రెన్యూర్స్ జాబితాలో చేరారు. ఇప్పుడు కోడలు సామ్ వంతు. తెలుగు హీరోయిన్ లలో మాత్రం సమంతనే ఇప్పటికి వరకు బెస్ట్‌గా నిలిచింది. బిజినెస్ మైండ్ సెట్ విషయంలో మామ నాగార్జునను మించిన కోడలుగా పేరు తెచ్చుకుంటోంది. క్రేజీ బ్రాండ్‌లకి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తూనే తనదైన మార్కు సొంత బ్రాండ్‌కి కూడా వాల్యూని తీసుకొస్తోంది. ఫ్యాషన్ రంగంలో సమంత ప్రవేశ పెట్టిన సాకి బ్రాండ్ మార్కెట్‌లో హాట్ కేక్‌గా మారింది. ఈ బ్రాండ్‌కు తనే బ్రాండ్ అంబాసిడర్ కూడా కావడంతో వారికో డిజైనర్ వేర్‌తో ఎట్రాక్ట్ చేస్తోంది. తాజాగా సామ్ ఇన్ స్టాలో పోస్ట్ చేసిన పిక్స్ ఆకట్టుకుంటుంన్నాయి. బ్రౌన్ కలర్ కుర్తా పైజామాని సరికొత్తగా డిజైన్ చేసిన తీరు ఆకట్టుకునే విధంగా వుంది. ఈ డ్రెస్‌లో హొయలు పోతూ సామ్ ఇచ్చిన పోజులకు లవ్ లీ.. హాట్ అంటూ కామెంట్ లు చేస్తున్నారు. సంథింగ్ ఏదైనా ట్రెడిషనల్‌గా అయినా మోడ్రన్ లుక్ అయినా సమంత సంథింగ్ స్పెషల్ అన్న ప్రశంసలు దక్కుతున్నాయి.

# 'ఎఫ్ 2' చిత్రానికి జాతీయ స్థాయి అవార్డ్...!




కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రిత్వ శాఖ 2019కి గానూ వివిధ భాషలకు చెందిన పలు సినిమాలకు అవార్డులు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం తాజాగా దీనికి సంబంధించిన గెజిట్ రిలీజ్ చేసింది. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా ద్వారా సినిమాల ఎంపిక చేపట్టగా ఇందులో గతేడాది జనవరిలో విడుదలైన "ఎఫ్ 2 : ఫన్ అండ్ ఫ్రస్ట్రేషన్" చిత్రానికి కేంద్ర అవార్డు లభించింది. ఇండియన్ బెస్ట్ ఫీచర్ ఫిలిం కేటగిరీలో టాలీవుడ్ నుంచి 'ఎఫ్2'కు ఈ అవార్డు దక్కినట్లు తెలుస్తోంది. ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో తమిళ్ నుంచి 'హౌస్ ఓనర్'.. హిందీ నుంచి 'ఉరి' 'గల్లీ బాయ్' 'సూపర్ 30' 'బదాయి హెూ'.. మలయాళం నుంచి 'జల్లికట్టు' సినిమాలు అవార్డులు గెలుచుకున్నాయి. అయితే ఈ అవార్డు సాధించిన ఏకైక తెలుగు సినిమా 'ఎఫ్ 2' కావడం విశేషం. కాగా గతేడాది సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సూపర్ హిట్ విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద సుమారు 100 కోట్ల వసూళ్లను రాబట్టింది. థియేటర్ లోనే కాకుండా టీవీలోనూ ఈ మూవీ మంచి రేటింగ్స్ సొంతం చేసుకుంది. విక్టరీ వెంకటేష్ - వరుణ్ తేజ్ హీరోలుగా మిల్కీ బ్యూటీ తమన్నా - మెహ్రీన్ పిర్జాదా హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. రాజేంద్ర ప్రసాద్ - ప్రకాష్ రాజ్ - సుబ్బరాజు - ప్రగతి - నాజర్ - అన్నపూర్ణమ్మ - వై. విజయ - అనసూయ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు 'ఎఫ్ 2' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. ప్రస్తుతం డైరెక్టర్ అనిల్ రావిపూడి 'ఎఫ్ 2' చిత్రానికి సీక్వెల్ గా 'ఎఫ్ 3' ని పట్టాలెక్కించడానికి సన్నాహకాలు చేస్తున్న సంగతి తెలిసిందే.

# ఇండియాలోనే హైయెస్ట్ బడ్జెట్ ఫిలింగా నిలవనున్న ప్రభాస్ మూవీ...!



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ - 'మహానటి' ఫేమ్ నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో ఓ భారీ బడ్జెట్ ప్రాజెక్ట్ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. వైజయంతీ మూవీస్ బ్యానర్ లో అశ్వినీదత్ ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ సరసన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే నటించనుంది. ఇటీవలే ఈ భారీ ప్రాజెక్ట్ లో బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ కూడా నటించనున్నాడని మేకర్స్ ప్రకటించారు. లెజండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాస్ ఈ చిత్రానికి మెంటర్‌గా వ్యవహరించనున్నాడు. త్వరలోనే మరికొంత మంది స్టార్స్.. స్టార్ టెక్నీషియన్స్ ఈ ప్రాజెక్టులోకి రాబోతున్నారని తెలుస్తోంది. సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని భారతీయ భాషలతో పాటు పలు విదేశీ భాషల్లో కూడా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేసుకుంటున్నారు. అందుకే అత్యంత భారీ బడ్జెట్ తో స్టార్ క్యాస్టింగ్‌తో అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందించాలని నిర్ణయించుకున్నారు. ఇది ఇండియాలోనే హైయెస్ట్ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న సినిమాగా నిలుస్తుందని ప్రొడ్యూసర్ అశ్వినీదత్ వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి మినిమమ్ బడ్జెట్ 450 కోట్లుగా అనుకుంటున్నట్లు తెలిపాడు. అది 600 కోట్ల వరకు అవ్వొచ్చని అనుకుంటున్నారు. గ్రాఫిక్స్ మరియు విజువల్ ఎఫెక్ట్స్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఉన్న సినిమా కావడంతో అంత బడ్జెట్ అవసరం కానుంది. ఇక ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ప్రారంభంలో జనవరి 21న ప్రారంభిస్తామని.. టాకీ పార్ట్‌కి సుమారు ఏడాది సమయం పడుతుందని.. పోస్ట్ ప్రొడక్షన్ కి మరో ఐదు నెలల సమయం పట్టే అవకాశం ఉందని.. 2022 సమ్మర్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేలా ప్లాన్స్ చేసుకుంటున్నట్లు నిర్మాత తెలిపారు. ఈ పాన్ ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరికొన్ని విషయాలు త్వరలోనే వెల్లడికానున్నాయి.

# ప్రశాంతత కోసం యోగినిలా మారి తపస్సు చేస్తున్న అమలా

యోగిని శాఖిని డాకినీ .. అంటూ కాస్తో కూస్తో శాస్త్రం తెలిసిన వాళ్లు రూపాన్ని బట్టి పేర్లు పెట్టి పిలుస్తుంటారు. ఇక్కడ చూస్తున్న ఆమె ఎవరు? యోగిని.. శాఖిని.. డాకినీ.. ఏ పేరైతే ఏంటి? కానీ ఆమె మునీశ్వరి అని మాత్రం అర్థమవుతోంది. ఆ నుదుటిన అర్థచంద్రాకర తిలకం.. మెడలో రుద్రాక్ష పూసలు.. ఎంతో సాధా సీదాగా ఉన్న ఆ దుస్తులు.. చూస్తున్న చూపు.. ఇదంతా చూస్తుంటే ఈ యోగినికి ఏమైంది? అంటూ కుర్రకారు తెగ ఇదైపోతున్నారు. ఇంతకీ ఎవరు చెప్మా? అంటారా.. ఆమె అమలాపాల్. ఇటీవలి కాలంలో ఆమెలోని వేదాంత ధోరణి అందరికీ షాకిస్తోంది. ఆధ్యాత్మిక ధోరణితో చెలరేగుతూ నిరంతరం బోయ్స్ కి చుక్కలు చూపిస్తోందనే చెప్పాలి. సినిమాలతో కంటే ఈ తరహా పబ్లిసిటీతో పాల్ స్పీడున దూసుకుపోతోంది. ఇక ఆమె (ఆడై) తర్వాత మరో ప్రయోగానికి శ్రీకారం చుట్టిన అమలాపాల్ ..ఇలా నిత్యనూతనంగా ట్రెండీ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. ఇప్పటికే అమలాపాల్ ఇన్ స్టా ఫోటో ఆల్బమ్ పరిశీలిస్తే.. ఇందులో యోగిని లుక్‌తో పాటు బిజిలీ లుక్ .. కొండ మల్లి బొండు మల్లి తరహా లుక్ లు హీట్ పెంచేస్తున్నాయి. మరోవైపు మోడ్రన్ ఔట్ ఫిట్ లోనూ అమ్మడు దుమారం రేపుతోంది. దేవీ నవరాత్రుల సందర్భంగా ఈ స్పెషల్ గెటప్. ఉపవాస దీక్షలతో వ్రతాలు నోములు నోస్తోంది పాల్. మూడవ రోజు దేవి చంద్రఘంట దేవి అధ్యక్షత వహిస్తారు! అన్న క్యాప్షన్ తోనే విషయం అర్థమయ్యేలా చెప్పేసింది పాల్. ఆమె జీవితంలో శాంతి.. ప్రశాంతత .. శ్రేయస్సు కోసం పూజలు ఇవి. ఆమెకు చంద్ర.. స్థితి ఉంది. లేదా ఆమె నుదిటిలో సగం చంద్రుడు ఘంటా లేదా గంట ఆకారంలో ఉంటుంది. ఆమె మనోహరమైనది. బంగారు వర్ణంలో ప్రకాశవంతమైన రంగు కలిగి ఉంది. సింహాన్ని నడుపుతుంది. ఆమెకు పది చేతులు.. మూడు కళ్ళు ఉన్నాయి .. చేతుల్లో ఆయుధాలు ఉన్నాయి. ఆమె ధైర్యానికి ధీర.. రాక్షసులతో పోరాడటానికి గొప్ప శక్తిని కలిగి ఉంది... అంటూ దేవీ గొప్పతనాన్ని పాల్ వర్ణించింది. మీ మనస్సును అనారోగ్యాల సృష్టికర్తగా మార్చవద్దు. దీన్ని మీ అనారోగ్యాలకు వ్యాఖ్యాతగా చేసుకోండి. మీ మనస్సును మచ్చిక చేసుకోవడానికి ఉపవాసం.. తపస్సు .. ధ్యానం వంటి పురాతన పద్ధతులను ఉపయోగించండి. జీవితంలో అతి ముఖ్యమైన విషయం శాంతి. మీరు మీదైన వేగంతో వెళ్ళండి. కానీ మీరు తప్పక శాంతి పొందాలి! నా ప్రియమైన చంద్రులారా మీ చేతులతో చేరండి. దేవి ఆశీర్వాదం కోరుకుంటారు. నిరంతరాయమైన శాంతిని అడగండి. మీరు అడిగినప్పుడు మీరు సమృద్ధిగా అందుకుంటారు. నా శాంతిలో పాలుపంచుకోవాలని నేను ఈ రోజు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను... అంటూ సుదీర్ఘమైన లేఖనే రాసింది పాల్. మొత్తానికి ప్రశాంతత కోసం యోగినిలా మారిందన్నమాట.

# బావుందమ్మోవ్ రష్మికా ఈ సెల్ఫీ ఫోజు



సక్సెస్ జోష్ అంటే ఎలా ఉంటుందో రష్మికను చూస్తే తెలుస్తుంది. ఓవైపు పట్టిందల్లా బంగారంలా మారుతుంటే ఈ కుర్రబ్యూటీ యమస్పీడ్ చూపిస్తోంది. ఓవైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు సోకిల్లాడిలా ఇన్ స్టా మాధ్యమంలో రెగ్యులర్ ఫోటో వీడియో ట్రీట్ తో ఆకర్షిస్తోంది. నిరంతరం కమర్షియల్ ప్రకటనలతో నాలుగు చేతులా ఆర్జిస్తోంది. సినిమాలతో పారితోషికం పరంగా భారీగానే ఆర్జిస్తోంది. దానికి ప్రకటనల ఆదాయం అదనంగా కలిసొస్తోంది. లాక్ డౌన్ లో రష్మిక ఈ తరహా ఆదాయాన్ని బాగానే సాముపార్జించిందిట. రష్మిక మందన్న ఇటీవల ఫిట్నెస్ ఫ్రీక్ గా మారాక సాటి నాయికలతో పోటీపడుతోంది. రెగ్యులర్ గా స్కిప్ కొట్టకుండా జిమ్ కి వెళుతోంది. ఇదిగో ఇదే లేటెస్ట్ ప్రూఫ్. తాజాగా తన ఫిట్నెస్ గేమ్ గురించి అభిమానులను అప్ డేట్ చేసేందుకు రష్మిక ప్రిపరైందిలా. హస్టిల్‌గా ఉంది.. అనే క్యాప్షన్ తో ఓ స్పోర్ట్ బ్రాండ్ కి ప్రమోషన్ చేస్తోందిలా. అటు బెంగళూరులో అయినా..ఇటు హైదరాబాద్‌లో అయినా జిమ్ కు వెళ్లేటప్పుడు ఈ స్పెషల్ బ్రాండ్ ట్రాక్ ని స్పోర్ట్ డ్రెస్ ని ఎంపిక చేసుకుంటోందట. కెరీర్ పరంగా చూస్తే.. కన్నడ చిత్రం పోగారులో ధ్రువ సర్జా సరసన నటిస్తోంది. తెలుగులో పుష్ప చిత్రంలోనూ నాయికగా నటిస్తోంది. అటు తమిళంలోనూ కార్తీ సరసన అవకాశం అందుకుంది. అల్లు అర్జున్ –సుకుమార్ కాంబినేషన్‌లోని పుష్ప వచ్చే నెలలో షూటింగ్ తిరిగి ప్రారంభమవుతుంది. అప్పటికి రష్మిక ఈ టీమ్ తో జాయిన్ అవుతుందట.

# 'నర్తనశాల' నుంచి దివంగత శ్రీహరి 'భీముడి' లుక్...!




నటసింహ నందమూరి బాలకృష్ణ స్వీయ దర్శకత్వంలో ప్రారంభించిన "నర్తనశాల" అనే పౌరాణిక చిత్రం మధ్యలోనే ఆగిపోయింది. అర్జునుడిగా బాలకృష్ణ.. ద్రౌపది గా సౌందర్య.. భీముడిగా శ్రీహరి.. ధర్మరాజుగా శరత్ బాబులతో ఈ సినిమా చిత్రీకరణ మొదలుపెట్టారు. బాలయ్య తొలిసారి దర్శకత్వ బాధ్యతలు చేపట్టి భారీ తారాగణంతో రూపొందించాలని సంకల్పించిన 'నర్తనశాల' పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే కొన్ని సన్నివేశాల చిత్రీకరణ జరుపుకున్న తర్వాత హీరోయిన్ సౌదర్య ప్రమాదవశాత్తు మరణించడంతో బాలకృష్ణ తన డ్రీమ్ ప్రాజెక్ట్ ని అర్థాంతరంగా నిలిపివేశాడు. అయితే అప్పుడు చిత్రీకరించిన 17 నిమిషాల గల సన్నివేశాలను దసరా కానుకగా అక్టోబర్ 24న డిజిటల్ ఫ్లాట్ ఫార్మ్ లో విడుదల చేయనున్నట్టు బాలకృష్ణ ప్రకటించారు. ఇప్పటికే 'నర్తనశాల' చిత్రం ఫస్ట్ లుక్ విడుదల చేయబడింది. అర్జునుడిగా కనిపిస్తున్న బాలకృష్ణ లుక్ ని రిలీజ్ చేశారు. ఈ క్రమంలో తాజాగా ఇందులో 'భీముడు'గా కనిపిస్తున్న దివంగత శ్రీహరి లుక్ ని విడుదల చేశారు. భీముడి పాత్రలో రియల్ స్టార్ శ్రీహరిని చూసిన అభిమానులు ఎమోషనల్ అవుతున్నారు. శ్రీహరి లుక్ విడుదల సందర్భంగా శ్రీహరి తనయుడు మేఘాంశ్ స్పందించాడు. చాలా ఏళ్ళ తర్వాత తన తండ్రి నటించిన సినిమాను చూడబోతున్నందుకు ఆనందంగా ఉందని చెబుతూ నందమూరి బాలకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. శ్రీహరి – సౌందర్య ఇద్దరూ మరణించడంతో వారి పాత్రలను చూసేందుకు సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బాలయ్య స్వీయ దర్శకత్వంలో వచ్చిన 'నర్తనశాల' 17 నిమిషాల సన్నివేశాలను ఎన్బికె థియేటర్‌లో శ్రేయాస్ ఈటి ద్వారా పే పర్ వ్యూ పద్ధతిలో అక్టోబర్ 24న విడుదల చేయనున్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com